
# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 29 ❖ Issue - 5 ❖ March 2022



**We congratulate**

# TANA

**on it's**

**Successful completion of**

## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-29 Issue-5**
**March 2022**

***Editor***
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

***Associate Editor***
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



***President***
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

***Executive Vice President***
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

***Immediate Past President***
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

***Secretary***
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

***Treasurer***
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

***Joint Secretary***
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

***Joint Treasurer***
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

***Community Services Coordinator***
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

***Cultural Services Coordinator***
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

***Women Services Coordinator***
**Uma Katiki**

***International Coordinator***
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com


***Sports Coordinator***
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

***Councilor-at-large***
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

***Chairman, Board of Directors***
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

***Chairman, Foundation***
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

***Regional Coordinators***
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA






TANA Laptops Distribution
20



పేద కుటుంబాలకు చలి దుప్పట్ల పంపిణీ
22



అమెరికా తెలుగు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు
24



Personel Financial Planning Webinar
32



International Woman's Day
30



తెలుగుతల్లికి పద్యాభిషేకం
34



వంశీ
ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి - సితార
38


# ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Management Report ... 12
TANA Foundation Donation Form ... 18
విద్యార్థులకు శ్రీని యలవర్తి సహాయం ... 20
రవి సామినేని ఉదారత ... 20
Laptop Donation to a Poor Student ... 21
రవి పొట్లూరి సహాయం ... 21
తానా తెలుగు సాంస్కృతిక సిరులు ... 28
TANA Cricket Championship ... 29
Mid Atlantic Food Drive ... 36
వంశీ ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
సితార-1 ... 46
కథ - ఒక భాషాప్రయుక్త అభూతకల్పన
వి.బి. సౌమ్య ... 50
నీకు ముప్పై నాకు అరవై
\- శ్రీ అట్లూరి & జలపతి ... 58
కవిత - రెక్కల్లేని రాత్రి
ఆశారాజు ... 61


By Dream-Wallpaper.com



## సంపాదకీయం

**తా**నాపత్రిక పాఠకులందరికీ నమస్కారం!

***If you educate a man, you educate one person.***
***If you educate a woman, you educate a generation.***

బ్రిగం యంగ్ అనే ఒక పోప్ తత్వవేత్త ప్రవచించిన వాక్యాలవి.

ఎన్నో రంగాలలో స్త్రీలు తమ ప్రతిభనీ, శక్తినీ చూపుతూనే వున్నారు.

దేశాధినేతల నుండి, సాంకేతిక నిపుణుల వరకూ అన్ని రంగాలలో స్త్రీలు ముందంజ వేస్తూనే వున్నారు. ఎంతో సాంకేతిక ప్రగతి సాధించినా స్త్రీ స్వేచ్ఛ అన్నది ఈనాటికీ ఒక అసంపూర్ణ వాక్యమే. ప్రతీ దేశంలోనూ హక్కుల కోసం స్త్రీల పోరాటం ఇంకా సాగుతూనే వుంది.

'స్త్రీలందరికీ సంపూర్ణ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించినప్పుడే సమాజానికి అసలైన ప్రగతి', అని వందేళ్ల క్రితం స్వామి వివేకానంద అన్న మాటలు ఈనాటికీ వర్తిస్తాయి.

సభ్య సమాజంలో తామెదుర్కునే సమస్యలనీ, ఆంక్షలనీ స్త్రీలు పంచుకోవడానికి పలు వేదికలు ఉన్నాయి. ఎన్ని వేదికలున్నా, మార్పు రావాల్సింది మనుషుల్లో. అది ఇంకా అందనంత దూరంలోనే ఉంటోంది. మహిళలకి ఇదొక నిరంతర పోరాటం.

అనేక సమస్యలనీ, వివక్షలనీ, దురాచారాలనీ స్త్రీలు సాహిత్యవేదికగా పత్రికల ద్వారా అందిస్తున్నారు. రావాల్సిన మార్పు మాత్రం నత్త నడకగానే ఉంది. ఈ మార్పులు రావడానికి మగవాళ్ల పాత్ర కూడా ఎక్కువగానే వుంటుంది. ఆ ఆలోచనలకి మొదట అడుగులెయ్యాల్సింది మగవారే!

ఈ సంచికలో అందించిన వివిధ అంశాలపై మీ అభిప్రాయాలని అందిస్తారని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

## స్వేచ్ఛ ఒక్కటే స్త్రీత్వానికి పరిపూర్ణ నిర్వచనం!

**మహిళా దినోత్సవం (Women's Day) సందర్భంగా మహిళలందరికీ శుభాభినందనలు!**

తానాపత్రిక పాఠకులకీ, కార్యకర్తలకీ, సభ్యులకీ అందరికీ శుభాకాంక్షలు.

మార్చ్ 11న మహిళా దినోత్సవ సందర్భంగా - *Women's Day - All Walks of Life* అనే ఒక కార్యక్రమం విశిష్ట అతిథులతో సెయింట్ లూయిస్, చికాగో నగరాలలో తానా నిర్వహించింది. ఎంతోమంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ప్రతీ నెలా ఆఖరి వారంలో తానా సాహిత్యవేదిక ద్వారా ఎంతోమంది సాహితీవేత్తలని ఆహ్వానించి తెలుగు భాషా, సాహిత్యాలపై విశేషమైన సభ నిర్వహిస్తున్నాము. అలాగే 'తెలుగు సాంస్కృతిక సిరులు' పేరున గజల్స్, కీర్తనలు, వీణావాదనం, లలితగీతాలు వంటి పాటల సమాహారంతో ఒక వినూత్నమైన కార్యక్రమం జరుపుతున్నాము. ఎంతోమంది ప్రముఖ కళాకారులు పాల్గొంటున్న ఈ సభ అందరినీ అలరిస్తోంది.

మార్చ్ నెల అనగానే అమెరికాలో మనందరికీ టాక్స్ హడావిడి మొదలవుతుంది. **Tax season**లో ఈ నెలలో చాలా సెమినర్లు

## President's Message

నిర్వహిస్తున్నాము. ***Crush the Taxes*** అనే ఒక వెబినర్ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. మనందరికీ ఉన్న ఎన్నో టాక్స్ సంబంధిత సందేహాలకి ఈ వేదిక ద్వారా పరిష్కారమార్గాలు తెలుసుకోవచ్చు.

తెలుగు సాంస్కృతిక సిరులు - గజల్స్, సంగీతం వంటి అంశాలతో ఈ కార్యక్రమం అందరి ప్రశంసలూ అందుకుంది.

***IT project delivery and challenges - during pandemic time program*** కూడా దిగ్విజయంగా నిర్వహించాము.

వచ్చే నెలలో -

***TANA Cricket National Championships*** దాదాపు 18 రీజియన్లలో రెండు నెలలపాటు జరుగుతాయి. అలాగే బాడింటన్ లీగ్ కూడా Ohio - Clevlandలో నిర్వహిస్తున్నాము.

**Scholarships Through Foundation** కార్యక్రమం ద్వారా ఎంతోమంది విద్యార్థులకి ఉన్నత చదువులకి వెసులుబాటు కల్పిస్తున్నాము.

పైన చెప్పిన కార్యక్రమాల కోసం ఎంతోమంది తమ అత్యంత విలువైన సమయాన్ని వినియోగించి సేవ చేస్తున్నారు.

ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు.

మరల వచ్చే నెలలో మరిన్ని విశేషాలతో కలుసుకుందాం!

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023



**Anjaiah Chowdary Lavu**
*President*



**Niranjan Srungavarapu**
*Executive Vice President*



**Jayasekhar Talluri**
*Past President*




**Sateesh Kumar Vemuri**
*Secretary*



**Ashok Babu Kolla**
*Treasurer*



**Murali Talluri**
*Joint Secretary*



**Bharath Maddineni**
*Joint Treasurer*



**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*



**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*



**Uma Katiki**
*Women Services Coordinator*



**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*




**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*




**Shashank Yarlagadda**
*Sports Coordinator*



**Suresh Kakarla**
*Team Square Chair*



**Dr. Hanumaiah Bandla**
*Chairman*
*Board of Directors*



**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Nagamalleswara Panchumarthi**
*Appalachian*



**Srinivas Vuyyuru**
*Capital*



**Sateesh Kommana**
*DFW*



**Sunil Koganti**
*Mid-Atlantic*



**Hanumantha Cherukuri**
*Midwest*



**Pradeep Kumar Gaddam**
*New England*



**Vamsi Vasireddy**
*New Jersey*



**Dilipkumar Musunuru**
*New York*



**Srinivas Gogineni**
*North*




**Sai Bollineni**
*North Central*



**Padma Bhogavalli**
*North West*



**Ram Thota**
*Northern California*



**Ravichandra Vadlamudi**
*Ohio Valley*



**Sarit Kommineni**
*Rocky Mountains*



**Venkata Ramana Meesala**
*South East*



**Kishore Yarlagadda**
*South Central*




**Ratna Prasad Gummadi**
*South West*



**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*




**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*




**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*




**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023



**Venkataramana Yarlagadda**
*Chairman*



**Sasikanth Vallepalli**
*Secretary*




**Srikanth Polavarapu**
*Treasurer*




**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Viswanath Nayunipati**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Kiran Gogineni**
*Trustee - Non Donor*



**Purushotham C Gude**
*Trustee - Non Donor*



**Vinay Maddineni**
*Trustee - Non Donor*



**Srinivas Oruganti**
*Trustee - Non Donor*



**Sumanth Ramsetti**
*Trustee*



**Vidyadhar Garapati**
*Trustee - Donor*



**Anjaiah Chowdary Lavu**
*Ex-Officio Member*
*President*

# MANAGEMENT REPORT

## Telugu Association of North America

### For the period ended December 31, 2021

## RECEIPTS & PAYOUTS

### October-December, 2021

| | Total |
|---|---|
| **RECEIPTS IN BANK** | |
| Bay Area Volley Ball Receipts | 1,600.00 |
| Covid-19 Receipts | 2,508.00 |
| TANA BOD Income | 10,000.00 |
| TANA Foundation Income | 3,000.00 |
| Tana Regional Promotion Receipts | 33,439.27 |
| TANA SPMVV KALASALA Receipts | 54,670.00 |
| Team Square Receipts | 7,750.00 |
| Matrimonials | 2,500.00 |
| Membership Receipts | 119,325.00 |
| Paatasala Receipts | 29,547.55 |
| SAT Income | 650.00 |
| Diwali Income | 5,500.00 |
| TANA DFW Food Drive | 3,668.00 |
| St. Louis Receipts | 11,114.51 |
| TANA Pusthaka Mahodhyamam | 2,899.00 |
| TANA Chess Receipts | 211.00 |
| TANA Facebook Receipts | 6,146.00 |

| | |
|---|---|
| TANA Parent Networking | 750.00 |
| TANA Patrika Receipts | 913.00 |
| TANA Sankeerthana Receipts | 7,275.00 |
| TANA Summer Camp Receipts | 941.00 |
| **Total Receipts In Bank :** | **$304,407.33** |

## PAYOUTS FROM BANK

| | |
|---|---|
| Backpacks - Philadelphia | 952.55 |
| Chicago Cricket Expenses | 4,550.00 |
| St. Louis Expenses | 15,155.00 |
| Cleveland Diwali Expenses | 4,962.44 |
| DFW Food Drive Expenses | 3,203.47 |
| TANA Kids Summer Camp | 495.00 |
| Fliers Designer | 490.04 |
| Admin_Expenses | 2,082.00 |
| Advertising Expenses | 137.63 |
| Authorize.net | 977.93 |
| Bank of America Service Fee | 195.98 |
| Email & Marketing | 590.00 |
| TANA Patrika Expense | 1,862.67 |
| Website Expense | 2,408.14 |
| Paatasala Expenses | 5,704.44 |
| Life Membership Payments to TANA Board | 65,583.64 |
| TANA Regional Promotion Expenses | 30,851.51 |
| Pusthak Mahotsavam Expenses | 1153.87 |
| TANA Prapancha Sahitya Vedika | 1,407.68 |
| TANA Sankeerthana Expenses | 7,274.33 |
| Miscellaneous charges in Authorise Net | 13.08 |
| **Total Payouts :** | **$150,051.40** |
| **Closing Balance :** | **$154,355.93** |

# BALANCE SHEET
**As of December 31, 2021**

| | Total |
|---|---|
| **ASSETS** | |
| **Current Assets** | |
| **Bank Accounts** | |
| BoA Checking Account Primary | 88,733.96 |
| Chase_Checking_1393_C2 | 319,444.55 |
| Chase_Checking_1934_C1 | 85,497.67 |
| **Total Bank Accounts** | **503,676.18** |
| **Accounts Receivable** | |
| Satish Vemana, Due from 2018 | 60,000.00 |
| St.Louis | 2,000.00 |
| **Total Accounts Receivable** | **62,000.00** |
| **Total Current Assets** | **565,676.18** |
| **TOTAL ASSETS** | **$565.676.18** |
| **LIABILITIES AND EQUITY** | |
| **Liabilities** | |
| **Total Liabilities** | |
| **Equity** | |
| Retained Income - Previous Yrs | 177,313.45 |
| **Net Income** | **388,362.73** |
| **Total Equity** | **565.676.18** |
| **TOTAL LIABILITIES AND EQUITY** | **$565.676.18** |

*Prepared on*
*January 03, 2022*

*Prepared by*
**Ashok Babu Kolla**
*TANA Treasurer*

# MANAGEMENT REPORT

## TANA Foundation

### For the period ended December 31, 2021

## PROFIT AND LOSS

### October-December, 2021

| | Total |
|---|---|
| **INCOME** | |
| Contributions Income | 771,956.73 |
| Interest Income | 6,450.06 |
| **Total Income** | **778,406.79** |
| **GROSS PROFIT** | **778,406.79** |
| **EXPENSES** | |
| Bank Service Charges | 125.47 |
| Contributions | 539,167.00 |
| Service Charge | 601.70 |
| wire fee | 180.00 |
| **Total Expenses** | **540,074.17** |
| **NET OPERATING INCOME** | **238,322.62** |
| **NET INCOME** | **$ 238.322.62** |

# BALANCE SHEET

**As of September 30, 2021**

| | Total |
|---|---|
| **ASSETS** | |
| **Current Assets** | |
| **Bank Accounts** | |
| Checking | -313.42 |
| Janney Montgomery Scott | 24,889.39 |
| Appreciated Value | -24,889.39 |
| **Total Janney Montgomery Scott** | **0.00** |
| Merrill Lynch | 1,583,135.49 |
| AP Natural Disaster | 22,030.00 |
| Bikkina Tiripanna 2 Sch(AP Prof) | 10,352.00 |
| Chereddi Narayana Rao & R(AP) | 41,000.00 |
| Endowment - Dr Lokeswara Rao | 5,000.00 |
| Endowment - Jay Talluri | 5,000.00 |
| Gadde Sita R & Tirupatiah(AP) | 42,032.00 |
| Guthikonda (AP) Balamani & Ramab | 41,000.00 |
| Guthikonda Arun(US) Awards | 13,487.00 |
| Guthikonda B.P. Rao & Uma(AP) | 41,000.00 |
| Heart & Hand for Telugus | 70,215.00 |
| Kanumili S Rao & S Devi Endowment | 5,330.00 |
| Kodali Veeraiah & Sarojini (AP) | 41,000.00 |
| Moturu Bhanu Prasad Endowment | 5,535.00 |
| Prasad Devabhaktuni - Endowment for Adopt a Child | 5,338.00 |
| Promoting Telugu Language | 25,150.00 |
| Putta Venkata Rao & Smt Putta | 5,664.00 |
| Rasi Labs (North South Foundation) | 5,175.00 |
| Rasi Labs - Social Welfare | 13,329.00 |
| Smt Sukundamma & Lakshmaiah Vall | 11,301.00 |
| Sri Janakirama Koduru Memorial | 11,330.00 |
| TANA Foundation (AP) | 82,240.00 |
| TANA Foundation (US) | 100,800.00 |
| TANA Foundation - Adopt a Child | 4,457.00 |

| | |
|---|---|
| TANA Foundation - Forum for Child Rights Endowment | 16,400.00 |
| TANA Foundation - Social Welfare | 50,255.00 |
| TANA Foundation - Youth Encouragement | 35,645.00 |
| TANA Foundation Endowment Fund - General | 180,072.72 |
| Vallabhaneni Sukundamma & Lakshmiah (AP) | 41,000.00 |
| Velamati Prasad Memorial Fund | 2,930.00 |
| **Total Merrill Lynch** | **2,517,203.21** |
| **Total Bank Accounts** | **2,516,889.79** |
| **Other Current Assets** | |
| Vanguard Mutual Funds | 395,626.36 |
| **Total Other Current Assets** | **395,626.36** |
| **Total Current Assets** | **2,912,516.15** |
| **TOTAL ASSETS** | **$2,912,516.15** |
| **LIABILITIES AND EQUITY** | |
| Liabilities | |
| Current Liabilities | |
| Accounts Payable | |
| Accounts Payable | 490,943.92 |
| **Total Accounts Payable** | **490,943.92** |
| **Total Current Liabilities** | **490,943.92** |
| Long-Term Liabilities | |
| L.T. Gain/Loss in Stocks&Bonds | -14,996.36 |
| Transfer to Endowment | 584,413.00 |
| **Total Long-Term Liabilities** | **571,633.25** |
| **Total Liabilities** | **1,072,627.17** |
| **Equity** | |
| Opening Bal Equity | -31,873.99 |
| Retained Earnings | 1,890,740.67 |
| Net Income | -6,711.09 |
| **Total Equity** | **1,852.155.59** |
| **TOTAL LIABILITIES AND EQUITY** | **$2,912,516.15** |

*Prepared by*
**Ashok Babu Kolla**
*TANA Treasurer*

*Prepared on*
*February 23, 2022*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address: ______________________________ Phone: ______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*


**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.


***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

FIA HOME FOODS™®
we love food

# HAPPY WOMEN'S DAY




Every Home, Every Heart, Every Feeling, Every Moment Of happiness is incomplete without a WOMEN. Only a WOMEN can complete this world. Give our lovely women a break from their kitchen by ordering our mouth watering instant mixes and podis and unending variety of pickles, just as our FIA celebrity customer "SUMA".

---

Wishing all wonderful women of our FIA Family and around the world a Very Happy Women's Day.

**WWW. FIAHOMEFOODS.COM**

Special coupon code:

**FIATANA10**

(Valid for one day after TANA PATRIKA publishing)

# కృష్ణా జిల్లా, ముష్టికుంట్ల విద్యార్థులకు శ్రీని యలవర్తి సహాయం

కృష్ణా జిల్లా, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన విద్యార్థులు కావ్య గద్దె, సాయిరాం ప్రభాస్ విజ్ఞప్తికి స్పందించి కొలంబస్ (ఒహియొ రాష్ట్రం)కి చెందిన శ్రీని యలవర్తి లాప్‌టాప్‌లను అందచేసారు. ఈ సందర్భంగా సాయిరాం ప్రబాస్ మట్లాడుతూ ఈ సహాయం చేసిన దాత శ్రీని యలవర్తి, తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, ట్రస్టీ మరియు ఆదరణ సమన్వయకర్త రవి సామినేనికి కృతజ్ఞతలు తెలియచేసారు. ❀







## రవి సామినేని ఉదారత




ఖమ్మంకి చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి, ఆటో డ్రైవర్ కుమారుడు అయిన పి. సంతోష్ విజ్ఞప్తికి స్పందించి కొలంబస్‌కి చెందిన రవి సామినేని లాప్‌టాప్‌ను బండి నాగేశ్వరరావు ద్వారా అంద చేసారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఈ సహాయం చేసిన దాత రవి సామినేని, తానా ప్రెసిడెంట్ అంజయ్యచౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డలకు కృతజ్ఞతలు తెలియచేసారు.

తాను కూడ జీవితంలో నిలదొక్కుకున్న తరు వాత ఈ యజ్ఞంలో పాలుపంచుకొని ఇతరులకు సహాయం చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. ❀

తానా ఆదరణ

# Laptop Donation to a Poor Student

Mr.Nikhil a meritorious and economically backward student who is studying at MJIT Engineering College, Hyderabad had approached and requested TANA to sponsor a Laptop to improve his coding skills.




Venkata Ramana Yarlagadda (TANA Foundation Chairman), Anjaiha Chowdary Lavu (TANA President), and Ravi Samineni (TANA Foundation Trustee and TANA Aadharna Project Coordinator) have imme-diately responded and handed over the laptop to this needy kid on 26th February 2022.




If you would like to sponsor laptop for a needy kid, reach out to Ravi Samineni @ samineni2000@yahoo.com ❈

# నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థికి రవి పొట్లూరి సహాయం

గుంటూరు జిల్లా, గరికపాడు గ్రామానికి చెందిన నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి వినోద్‌కుమార్ విజ్ఞప్తికి స్పందించి ఫిలడెల్ఫియాకి చెందిన రవి పొట్లూరి లాప్‌టాప్‌ను కోటేశ్వరరావు ద్వారా అందచేసారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఈ సహాయం చేసిన రవి పొట్లూరి, తానా ప్రెసిడెంట్ అంజయ్య చౌదరి లావు, తానా ఫౌండేషన్ చైర్మన్ వెంకటరమణ యార్లగడ్డలకు, ట్రస్టీ మరియు ఆదరణ సమన్వయకర్త రవి సామినేని కృతజ్ఞతలు తెలియచేసారు. ❈



# 60 పేద కుటుంబాలకు చలి దుప్పట్ల పంపిణీ

తానా & టీమ్ ARK సంయుక్త ఆధ్వర్యంలో తణుకు మండలం దువ్వ గ్రామంలో తానా కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ కసుకుర్తి రాజా సౌజన్యంతో 60 పేద కుటుంబాలకు చలి దుప్పట్లను తణుకు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మరియు దువ్వ గ్రామ నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరిమిల్లి మాట్లాడుతూ తానా మరియు టీమ్ ARK ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవాకార్యక్రమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తానా అధ్యక్షులు





లావు అంజయ చౌదరి, ఫౌండేషన్ ఛైర్మన్ వెంకట రమణ యార్లగడ్డ మరియు సమన్వయకర్త రవి సామినేనిలను గ్రామస్తులు అభినందించారు.

కార్యక్రమంలో తణుకు మండల అధ్యక్షులు, దువ్వ గ్రామపార్టీ ప్రెసిడెంట్ సిరిగిశెట్టి వెంకటేశులు, పోతుల సత్యనారాయణ, కట్ట సూర్యారావు, బొరుసు సత్యనారాయణ, ఆలపాటి కాశీ, కాకి రాముడు, కొండేటి శివ, పత్తి రామకృష్ణ, చేకూరి ప్రసాదరాజు, ఇడుపుగంటి జగదీష్, రుద్ర సత్యనారాయణ, గిద్ద ధనరాజు, ఆలపాటి వెంకట్రావు కేదార్ రాము, మైపాల నాగయ్య మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






**Be a member of India's most lavish club,
Also earn assured rentals from day one to 10 years.**

TS RERA No. P02400003653

Presenting the world's tallest serviced suites Tower, Hyderabad One. Standing tall with 47 floors, the tower will house world class 1928 fully furnished suites with 397 Sft & 546 Sft sizes to suit multiple requirements. It also will house an extravagant 3 Level Club, exclusive only to suite owners or residents.

SENSATION INFRACON PRIVATE LIMITED
8-2-616/1, 4th Floor, Saha Building, Road No. 11,
Near Hotel Minerva Grand, Banjara Hills,
Hyderabad, Telangana - 500034
+919949911000 / +919849066666

# అమెరికా తెలుగు విద్యార్థులకు తానా ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు!

డాలస్‌లోని తానా ఫౌండేషన్ పలువురు తెలుగు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసింది. ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, తానా ఫౌండేషన్ కోశాధికారి శ్రీకాంత్ పోలవరపుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు వున్న ప్రాధాన్యత చాల గొప్పదని, విద్య వలన విజ్ఞానం వస్తుందని, సమాజంలో ఎలా బ్రతకాలో తెలుస్తుందని పేర్కొన్నారు.

తానా ఫౌండేషన్ ఛైర్మన్ వెంకటరమణ యార్లగడ్డ, కోశాధికారి పోలవరపు శ్రీకాంత్, కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, మురళి వెన్నం, పూర్వాధ్యక్షులు ప్రసాద్ తోటకూర, లోకేష్ నాయుడు, డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మన, తానా ఫౌండేషన్ బృందం సారథ్యంలో 'విద్య జీవితానికి వెలుగునిస్తుంది' అనే నినాదంతో అమెరికాలో విద్యను అభ్యసిస్తున్న తెలుగు విద్యార్థులకు వారి కుటుంబ పరిస్థితులను పరిశీలించి, అర్హులైన వారికి స్కాలర్‌షిప్‌లు అందించారు.

గత 15 సంవత్సరాలుగా తానా ఫౌండేషన్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌లకు అర్హులైన అర్హులైన వారిని ఎంపిక చెయ్యడంలో సహాయ సహకారాలు అందించిన డా. ప్రసాద్, కాకర్ల వీణ, DCH, FAAPకు తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, కోశాధికారి పోలవరపు శ్రీకాంత్, వారి కార్యనిర్వహణ బృందం ధన్యవాదాలు తెలియజేశారు.

యార్లగడ్డ వెంకటరమణ మాట్లాడుతూ ఫౌండేషన్ ఈ సంవత్సరం ఇండియాలో ప్రస్తుత తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు సారథ్యంలో ఇంతకుముందు కంటే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది అని చెప్పారు. తానా ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది పేద











ప్రజలకు ఉపయోగకరంగా వున్నాయని చాలామంది దాతలు డోనర్ కేటగిరిలో విరాళాలు ఇవ్వడానికి ముందుకు వచ్చారని తెలియజేశారు. దాతల ఉదారత తానా ఫౌండేషన్ కార్యనిర్వహణ బృందానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి స్ఫూర్తినిచ్చిందని, దాతలు అందరికి దన్యవాదాలు తెలియజేశారు. తానా ఫౌండేషన్ వారు ఇండియాలో నిర్వహిస్తున్న అన్నపూర్ణ, క్యాన్సర్, నేత్ర శిబిరాలు, డిజిటల్ శిక్షణ తరగతులు, స్కూల్ గ్రంధాలయాలు, గ్రామాలలో మంచినీటి కార్యక్రమాలు, అనాధ శరణాలయాలకు ఆదరణ... ఇంకా మరెన్నో కార్యక్రమాలను పేదప్రజలకు అందించడం చాలా ఆనందంగా వుందన్నారు.

తానా ఫౌండేషన్ కోశాధికారి పోలవరపు శ్రీకాంత్ మాట్లాడుతూ తానా ఫౌండేషన్ తీసుకొస్తున్న మంచి కార్యక్రమాలకు నావంతు పూర్తి సహకారం వుంటుందని, కోశాధికారిగా మరిన్ని నిధులను చేకూర్చడంలో ఎంతో కృషిచేస్తాను అని తెలియజేశారు.

తానా ఫౌండేషన్ విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్‌షిప్ కార్యక్రమం ఎంతో గొప్పదని భావించి, కుటుంబంలో ఒక వ్యక్తి చదువుకొని ప్రయోజకులైతే, వారి తరువాతి తరం వారికి సహకారం అందించినట్లు అవుతుందని నమ్మి, టెక్సాస్ రాష్ట్రం ఆస్టిన్ నగరంలో నివసిస్తున్న వెంకటరమణ కొల్లా ముందుకు వచ్చి UNTలో చదువుకుంటున్న ఒక విద్యార్థికి ఒక సెమిస్టర్‌కు అయ్యే ఖర్చు మొత్తం విరాళంగా ఇచ్చి తన ఉదారత చాటుకున్నారు.

యార్లగడ్డ రమణ, పూర్వాధ్యక్షులు ప్రసాద్ తోటకూర, ఎం.వి.ఎల్. ప్రసాద్, సత్యన్ కళ్యాణ్‌దుర్గ్, డా. పుదుర్ జగదీశ్వరన్, మురళి వెన్నం, లోకేష్ నాయుడు, సతీష్ కొమ్మన, ఉమామహేష్ పార్నపల్లి







(టాంటెక్స్ అధ్యక్షులు), వెంకట్ ములుకుట్ల (టాంటెక్స్ Chair BoT), లెనిన్ వేముల, ప్రమోద్ నూతేటి, చినసత్యం వీర్నపు విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందజేశారు. స్కాలర్‌షిప్‌లను అందుకున్న విద్యార్థులు తానా ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

స్కాలర్‌షిప్ ఇవ్వడానికి సహకరించిన దాతలు- రవీంద్రనాథ్ గుత్తికొండ దంపతులు, గద్దె సీతారామమ్మ-తిరుపతయ్య, గుత్తికొండ బాలమణి-రామబ్రహ్మం, గుత్తికొండ బసవపున్నరావు-ఉమాదేవి, కొడాలి వీరయ్య-సరోజని, యుగంధర్ వల్లభనేని దంపతులు, తానా ఫౌండేషన్, ప్రసాద్ కాకర్ల దంపతులు, సాయిరమేష్ బిక్కిన దంపతులు, డా. మోటూరు భానుప్రసాద్ మెమోరియల్, ప్రసాద్ దేవభక్తుని, డా. లోకేశ్వరావు, జయశేఖర్ తాళ్లూరి, పుట్టా వెంకటరావు, జానకిరామ కొడుదు, వెలమాటి ప్రసాద్. తానా ఫౌండేషన్ వీరి ఉదారతను కొనియాడింది.

స్కాలర్‌షిప్ ఇవ్వడానికి సహకరించిన యూనివర్శిటీలు- University of Dallas (UTD), Western Illinois University, New Jersy Institute of Technology, Pittsburg State University, University at Albany, MSU Texas, University of North Texas(UNT), North Carolina Tech State University, University of Texas AT Arlington, Mississippi State University, University of New Haven, Southern Arkansas University, Trine University, North Eastern University. ఈ యూనివర్శిటీలకు తానా వారు ధన్యవాదాలు తెలియజేశారు.

తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకటరమణ, కోశాధికారి పోలవరపు శ్రీకాంత్ తానా ఫౌండేషన్ ట్రస్టీస్ అయిన- విశ్వనాథ్ నాయునిపాటి, రమాకాంత్ కోయ, రవి సామినేని, సురేష్ పుట్టగుంట,











శ్రీనివాస్ చంద్ గొర్రెపాటి, కిరణ్ గోగినేని, పురుషొత్తం సి గుదే, వినయ్ మద్దినేని, శ్రీనివాస్ ఓరుగంటి, సుమంత్ రాంశెట్టి, విద్యాధర్ గారపాటి, ప్రస్తుత తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు సహాయ సహకారాలను అభినందించారు.ఇటువంటి సమాజ సేవాకార్యక్రమాలు చేపట్టడానికి, తానా లాంటి స్వచ్ఛంద సంస్థకి సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వచ్చిన దాతలు, కార్యకర్తలకు తానా ఫౌండేషన్ బృందం ధన్యవాదాలు తెలియజేశారు.

తానా ఫౌండేషన్ ఛైర్మన్ యార్లగడ్డ వెంకట రమణ, కోశాధికారి పోలవరపు శ్రీకాంత్, కార్యదర్శి శశికాంత్ వల్లేపల్లి, తానా డాలస్ ప్రాంతీయ ప్రతినిధి సతీష్ కొమ్మనఘుఱ మాట్లాడుతూ మరిన్ని జన ప్రయోజనకరమైన కార్యక్రమాలతో అన్ని సంస్థలతో కలసి పనిచేసేందుకు తానా ఎల్లపవిడూ కృషి చేస్తుందని, రాబోయే కాలంలో తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, తానా బృందం సహకారంతో మీ ముందుకు తీసుకువస్తామని, అందరు తానా ఫౌండేషన్ బృందం వారు నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులకు, సహకారం అందించిన ప్రసార మాధ్యమాలకు, వేదికను అందించిన మైత్రి రెస్టారెంట్ వారికి శ్రీకాంత్ పోలవరపు కృతజ్ఞతలు తెలిపారు.



# తానా తెలుగు సాంస్కృతిక సిరులు

తానా ప్రతీ నెల రెండవ శనివారం నిర్వహించే 'తానా తెలుగు సాంస్కృతిక సిరులు' కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి నెల 12వ తేదీ ఉదయం 10:00 గంటలకు వీణ & గాత్ర సంగీత కచేరి జూమ్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు ప్రారంభిస్తూ ప్రతీ నెల క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని, కల్చరల్ కోఆర్డినేటర్ శ్రీమతి శిరీష తూనుగుంట్ల కృషిని కొనియాడారు. తానా పూర్వ అధ్యక్షులు జయశేఖర్ తాళ్లూరి ప్రసంగిస్తూ, 'సాంస్కృతిక సిరులు' ద్వారా ఎంతోమంది కళాకారుల్ని ప్రోత్సహించడం ఆనందించదగ్గ విషయమని చెప్పారు. తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు శ్రమను మరిపించి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకురాలు, తానా కల్చరల్ కోఆర్డినేటర్ శిరీష తూనుగుంట్ల కార్యక్రమ లక్ష్యాలు వివరిస్తూ ఆనాటి కళాకారుల్ని పరిచయం చేసారు.

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

గుత్తి శైలజ మొదట తన వీణావాదన పై పలు కీర్తనలు వినిపించారు. మృదంగ సహకారం బాల అష్టావధాని చి. భరత్ శర్మ అందించారు. అతని మృదంగ వాయిద్యం ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. అతర్వాత గాత్ర కచేరిలో శైలజ అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. అదివో... అల్లదివో, కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు... మొదలైన కీర్తనలు ఆలపించిన తీరు పలువుర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సభావ్యాఖ్యానం, తాళం అనన్య ఉప్పలధడియం  అందించారు.

శిరీష తూనుగుంట్ల వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.



# TANA Cricket Championship

## *AATA ADUKUNDAMU RAA!!*

**TANA** is very happy to announce a new sporting event called TANA Cricket Championship for the first time ever. For the first ever we will be conducting this event nationwide!

In this tournament every team will get an opportunity to compete in City level, Regional level and National level. We would like to invite everyone to be a part of this new National event and make it a new tradition of our TANA.




Please reach out to your local TANA Regional Coordinators and please use the following contacts to get more information about our TANA Cricket Championship and how to part take in it-

Sports Coordinator - Shashank Yarlagadda

Sports & Games Chair - Raj Yarlagadda

Sports and Games Co-Chairs and Adhoc committee members.

### *TANA Regional Coordinators*

Nagamalleswara Panchumarthi, NRI Streams (Srinivas Vuyyuru), Sateesh Kommana, Sunil Koganti, Pradeep Kumar Gaddam, Vamsi Vasireddy, Dilip Musunuru, Srinivas Gogineni, Ram Thota, Sai Bollineni, Padma Bhogavalli, Ravi Chandra Vadlamudi, Sarit Kommineni, @pratap Chekuri, Kishore Yarlagadda, Venkat Meesala, Ratna Prasad Gummadi.

I would like to thank our President Anjaiah Chowdary Lavu, Secretary Sateesh Vemuri and Treasurer Ashok Babu Kolla for giving us a free hand to design and launch this new National event.


### *Event Support System*

Rajesh CV, Venkat Bomma, @Ravi Potla, Sateesh Kommana, Johnny Nimmalapudi, Satish Meka, Lokesh Naidu, Sai Naveen Lingam, @Venu Chava, Srinivasa Kukatla, Raja Kasukurthi, Anjaiah Chowdary Lavu, Suman Chowdary Lavu.

Lots of Awards and Cash Prizes will be awarded for the winning teams!!!

Please feel free to reach out to anyone to get more information on the event and how to be part of it.


## TANA's
# *International Women's Day and In Person Women's Day*





























# TANA Personal Financial Planning Webinar

TANA successfully conducted Personal Financial Planning Webinar event with great participation from the community. This event was organized and coordinated by TANA Community Services Coordinator Raja Kasukurthi and TANA New York Regional Coordinator Dilipkumar Musunuru.


The guest speakers Giri Lankipalli and Shiva Madala explained different topics and strategies to take care of personal finances for any individual or family. In this event they have covered the difference between Tax Deferred vs Tax Advantage, Retirement blind spots and where and when to retire, the importance of Life Insurance for any individual to avoid any financial collapse for family when the earner in the family has unfortunate situation, discussed about Will & Trust and Estate planning for families, 529 plans, Roth IRA etc.






















TANA President Anjaiah Chowdary Lavu kick started the event with a note saying the importance of Personal Financial well being and how TANA is helping the community by providing these educational webinars.

Thanks to TANA Foundation Trustee Sumanth Ramsetti, Media Coordinator Tagore Mallineni and Kaleem for providing the support for this event.

Please watch this event if any one missed it on the following TANA Youtube Channel link: https://youtu.be/ZotuSOZ3ZCg


## తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో

# 'తెలుగు తల్లికి పద్యాభిషేకం'

ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో ప్రతి నెలా ఆఖరి ఆదివారం నిర్వహిస్తున్న 'నెల నెలా తెలుగు వెలుగు'లో భాగంగా ఫిబ్రవరి 27న, 33 వ అంతర్జాల దృశ్య సమావేశం 'తెలుగుతల్లికి పద్యాభిషేకం' అనే కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా జరిగింది.

తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరి సమావేశాన్ని ప్రారంభించి, తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించగల శక్తి పద్యానికున్నదని, పద్యం రాయగల్గడం ఒక ప్రత్యేక కళ అని, ఈనాటి కార్యక్రమంలో ఇంతమంది లబ్ధప్రతిష్ఠులు పాల్గొనడం చాలా సంతోషం అంటూ అతిథులకు ఆహ్వానం పలికారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా॥ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, ఏ ఇతర భాషలకూ లేని పద్యం, అవధానం లాంటి సౌందర్యం, సొగసులు మన తెలుగు భాషకున్నాయని, ఇంతటి ఘనమైన మన మాతృభాషా పరిరక్షణ, పర్యాప్తి



కోసం తానా కంకణం కట్టుకుని ఎన్నో దశాబ్దాలుగా అవిరళ కృషి చేస్తున్నదని తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త, శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఛైర్మన్ డా. వెలుగోటి భాస్కర సాయికృష్ణ యాచేంద్రను డా. ప్రసాద్ తోటకూర సభకు పరిచయం చేస్తూ సాధారణంగా రాజులు సంగీత, సాహిత్య, నృత్యాం శాలను అభిమానిస్తూ, ఆదరిస్తుంటారు. కాని వేంకట గిరి సంస్థానంలో వెలుగోటి రాజవంశంలో జన్మించిన డా. సాయికృష్ణ యాచేంద్ర స్వతహాగా సంగీత సాహిత్య ప్రతిభామూర్తి గావడం, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి పట్టా పొందడం విశేషం అన్నారు.

డా. సాయికృష్ణ యాచేంద్ర తన కీలకోపన్యాసం లో సాహిత్యలోకంలో అంతగా ప్రచారంలో లేని ప్రముఖ యోగిని, గొప్ప కవయిత్రి తరిగొండ వెంగ మాంబ కలం నుండి భాగవతం, వేంకటాచల మహాత్మ్యం, రమా పరిణయం, యక్షగాన కృతులు, శివనాటకం లాంటి అనేక ఉత్తమ సాహిత్య గ్రంథాలు వెలువడ్డాయని, 12 స్కంధాల భాగవతంలో 7, 8, 9, స్కందాలు అలభ్యంగా ఉన్నాయని, వాటి కోసం శోధించవలసిన అవసరం ఉందన్నారు. బాల వితంతువైన వెంగమాంబ ఎక్కువ కాలం ధ్యాన యోగంలో గడిపేవారని, ఆనాటి సామాజిక పరి స్థితుల వల్ల తాను నిరాదరణకు గురైనా వాటి నన్నింటినీ తట్టుకుంటూ ఎదురునిల్చి పోరాడిన ఆమె జీవితం నారీ జనాభ్యుదయానికి నాందీగీతంగా నిలు స్తుందని అన్నారు.

గౌరవ అతిథులుగా హాజరైన ప్రముఖ కవి, నటుడు, గాయకుడు, ప్రయోక్త డా. అక్కిరాజు సుందర రామకృష్ణ, ప్రముఖ రచయిత, నటుడు, సంగీత నవావధాని, 'కళారత్న' డా. మీగడ రామలింగ స్వామి; 'పరవస్తు పద్యపీఠం' మరియు 'తెలుగు దండు' వ్యవస్థాపక అధ్యక్షుడు పరవస్తు ఫణి శయన సూరి; పనిచేస్తున్న ఉద్యోగానికి స్వస్తి పలికి, పూర్తి కాలం తెలుగు భాషా సాహిత్య వికాసాలకు అంకితమై 'పద్యపరిమళం' యుట్యూబ్ ఛానల్ ద్వారా పద్యాభి షేకం చేస్తున్న పాతూరి కొండల్ రెడ్డి; ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రంలో డైరెక్టర్‌గా సుదీర్ఘకాలం పని చేసిన ప్రముఖ సినీ, జానపద, శాస్త్రీయ గాయకులు చంద్రతేజ; కేంద్రప్రభుత్వ సంస్థలో ఒక భాద్యతా యుతమైన పదవిలో పనిచేసిన, ఆకాశవాణిలో లలిత సంగీతంలో ఉత్తమశ్రేణి కళాకారుడుగా గుర్తింపు పొందిన మధుర గాయకులు తాతా బాలకామేశ్వర రావులు సుప్రసిద్ధ సాహితీవేత్తలు, కవులు, పండితులు, రచయితలు సృష్టించిన సాహిత్యం నుండి, చలనచిత్రాల నుండి అనేక పద్యాలను శ్రావ్యంగా ఆలపించి, తమ గానమాధుర్యంతో తెలుగుతల్లికి పద్యాభిషేకం చేసి పరవ శింపజేశారు.

పాల్గొన్న ముఖ్య అతిథి, గౌరవ అతిథులకు, సహకారం అందిస్తున్న ప్రసార మాధ్యమాలకు డా. ప్రసాద్ తోటకూర కృతజ్ఞతలను తెలియజేస్తూ 'ప్రపంచ రంగస్థల దినోత్సవం' సందర్భంగా మార్చి 27న 'పౌరాణిక నాటక వైభవం' అనే 34వ సాహిత్య కార్యక్రమం అంతర్జాల దృశ్య సమావేశంగా జరుగు తుందని ప్రకటించారు.

'తెలుగు తల్లికి పద్యాభిషేకం' పూర్తి కార్య క్రమాన్ని ఈ క్రింది లంకె ద్వారా వీక్షించవచ్చును.

https://www.youtube.com/
watch?v=j0bd1WLCGSk






# TANA MID-ATLANTIC FOOD DRIVE




What better way to honor Presidents Day than to support and help the local community?

TANA Mid-Atlantic (Philly) team along with young volunteers donated non-perishable items to West Chester Food Cupboard on February 21st, 2022, as part of the TANA CARES initiative.

Thanks to all the generous donors who contributed to the food drive. Thanks to TANA President Lavu Anjaiah Chowdary and the entire leadership for their support. Sunil Koganti, Ravi Potluri, Kiran Kothapalli, Ranjit Mamidi, Gopi Vagvala & Phani Kantheti attended the event along with young volunteers- Irasri Potluri, Kethan & Karthik Mamidi, Pranav & Aarnav Kantheti.

West Chester Food Cupboard thanked the TANA organization and was grateful and truly appreciative of the local teams' efforts.



WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
**FOUNDER**
**+1 (512) 917 - 8686**
murali@techinsuranceinc.com

TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613




'జీవితమంటే అందం.

గాలికి ఊగుతున్న గడ్డిపోచనించి, నిశ్శబ్దంగా పాకే అందమైన పురుగునించి కొత్త అందాలు అన్వేషించుకుంటూ పరిణామం చెందావు. తన అందాలు చూడగల ప్రియుడిగా లోకం జన్మజన్మల్లోంచీ పెంచుకుంది నిన్ను.'

ఇప్పుడెందుకు గుర్తుకొస్తున్నాయో తెలీదు. చలం గారు ఎప్పుడో ఎక్కడో ఎందుకో రాసిన వాక్యాలవి...

మూడువందల పేజీలకి పైనున్న ఆ 1/8 క్రౌన్ సైజ్ పుస్తకం పట్టుకుని నడుచుకుంటూ కోడంబాక్కం బ్రిడ్జి ఎక్కుతుంటే తన ఫియట్ కార్లో సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లిపోతున్న రజనీకాంత్ నల్లటి అద్దాల్లోంచి కనిపిస్తున్నాడు. డబ్బింగులు చెప్పే లత, గౌరీప్రియ ఆటోలో వెళ్తా కనిపించారు.

వెళ్తా వస్తా ఉన్న కార్లూ, బస్సులూ, వెనకనించి డోర్లేసే పాత ఫియట్ టాక్సీలు, ఆటోలు, మోటారు సైకిళ్లు... ఆ ట్రాఫిక్కుని చూస్తా, చిక్కటి దుమ్ము పట్టేసిన అద్దంలాంటి మనసు నిండా ట్రాఫిక్‌లో నడుస్తా బ్రిడ్జి క్రింద నుంచి చాలా స్పీడ్‌గా వెళ్తా వస్తా ఉన్న ఎలక్ట్రిక్ ట్రైన్స్‌ని చూస్తా నడుస్తున్న నేను చేతిలో ఉన్న మహల్లోకోకిల నవల ముఖచిత్రం చూస్తున్నాను.

నలుపు కలగలిసిన ఆరెంజ్ కలర్ చీర, క్రోమ్ ఎల్లో జాకెట్టూ వేసుకున్న కథానాయిక కోకిల ఆ పెద్ద పంజరంలోంచి కిందికి దూకుతుంది. కలర్ కాంబినేషన్స్ చెయ్యడంలో దిట్ట మాష్టర్ చంద్ర. అలాంటోడు సిగరెట్లు కాలుస్తా పిచ్చిపిచ్చిరంగుల బట్టలేసుకు తిరుగుతాడు.

చూసిన నాలాంటోడు, 'ఏంటన్నయ్యా ఈ వాటం?' అంటే, 'ఏదోలేరా,' అంటా నవ్వేస్తాడు తప్ప, సరైన జవాబివ్వడు... ఏంటో ఆ మనిషి!

బ్రిడ్జి దిగాక వచ్చే ఆ నార్త్ ఉస్మాన్ రోడ్డు జంక్షన్ దాటేసి, తిన్నగా వెళ్లి లెఫ్ట్‌కి తిరిగి పదడుగులేశాక గేటేసేసి కనిపించిన ఇల్లు ఎస్పీ బాలసుబ్రమణ్యం గారిది. ఎప్పుడన్నా ఇంట్లో లుంగీలో ఆయన కనపడతారా అని చూస్తుంటాను. చాలా అంత బిజీ అవడం వల్ల ఎప్పుడూ కనబడరు. తెలుగుకంటే ఎక్కువ తమిళం దానికంటే ఎక్కువ కన్నడం. ఆయన గురించే అనుకుంటూ... మూసేసున్న వాళ్లింటి ఇనపగేటు దాటుకుంటూ రెండిళ్లు దాటేక ఆనాటి పాత గాయని జమునారాణి గారిల్లు. ఇంకాస్త ముందుకెళ్తే అదే కుడి పక్కన కనిపించే పదమూడో నెంబరు ఇల్లు ఏడిద నాగేశ్వర్రావుగారిది.

"ఆవేళ పొద్దుట లేటుగా నిద్రలేచాక వచ్చాడా అని మిమ్మల్నడిగారు వంశీ. రెడీ అయ్యి ఇందాకే అరుణాచలం స్టూడియోలో జరుగుతున్న మన సాగరసంగమం షూటింగ్ దగ్గర కెళ్లారు," అంటూ నా చేతిలో పుస్తకం చూసిన ఆ నాగేశ్వర్రావుగారి భార్య జయలక్ష్మిగారు, "ఇదేంటీ?" అన్నారు.




"లాస్టియర్ నేను రాసిన నవల. మీరు చదువుతారని తెచ్చేను," అంటూ అందిస్తే పేజీలు తిరగేస్తూ, "మీకు గుర్తుందా మన శంకరాభరణానికి ముందు గాంధీవాళ్ల పత్రిక జ్యోతిలో మీరు రాసిన జాబిల్లి కూనలు నవల చదివాను," అన్నారు.

నవ్విన నేను, "అది చదివి మన డైరెక్టర్‌గారి భార్య జయలక్ష్మి (విశ్వనాథ్‌గారి శ్రీమతి పేరు కూడా ఇదే) గారికి చెపితేనే గదా శంకరాభరణానికి అసిస్టెంటుగా పెట్టుకున్నారాయన," అన్నాను.

"బానే గుర్తుందే," అంటూ ఆ మహల్లో కోకిల్ని తిరగేస్తూ, "మీతో ఏదో గట్టిగా మాట్లాడాలన్నారు వంశీ, మన షూటింగ్ జరుగుతున్న ఆ లొకేషన్ కెళ్ల కూడదూ," అంటుండగా లొకేషన్నించి డ్రైవర్ అప్పలరెడ్డి కార్లో దిగిన ఎకౌంటెంటు దేవదత్తు, "బీరువాలో ఉన్న ఆ రెండు లక్షలూ పట్టుకెళ్లడం మర్చిపోయారంట," అంటూ వచ్చేడు.

విసుక్కున్న జయలక్ష్మిగారు, "ఈయనకి మతిమరుపు ఎక్కువైపోతుంది రోజురోజుకీ," అంటూ బీరువా దగ్గరకెళ్తుంటే నాగేశ్వర్రావు గారమ్మాయి ప్రమీల, ఘంటసాలగారమ్మాయి శ్యామల, మనసూ మాంగల్యం సినిమా తీసిన కోగంటి కుటుంబరావు గారి జమునా రాణి ఇటొస్తున్నారు మాట్లాడుకుంటూ.

*

ఆ అరుణాచలం స్టూడియోలో చుట్టూ పెద్ద చప్టా వున్న ఆ మర్రిచెట్టు నీడలో వున్న ఆ చిన్ని ఇంట్లో కెళ్లేను. షూట్ జరుగుతున్న చోటదే.

'నాదవినోదము నాట్యవిలాసము...' పాట వినిపిస్తుంది. కమల్‌హాసన్ ఢిల్లీ వేదికమీద చెయ్యాల్సిన ఆ నాట్యం ఆఖరి దశలో ఉన్న ఆ తల్లి ముందు చేస్తున్నాడు. కాకీ యూనిఫారంలో ఉన్న మా గురువు విశ్వనాథ్ గారు చాలా ఇన్వాల్వ్ అయిపోయి పనిచేస్తూ ఎవరికేసీ తలెత్తి కూడా చూడ్డంలేదు. చాలా తక్కువ మందున్న ఆ సెట్లో మాటాడ్డంలేదెవరూ. ఆ ఇళయరాజా పాట డైరెక్టర్ చెప్పినప్పుడల్లా ఆనయ్యి, ఆఫవుతుందా నాగరాలో.

టేకయ్యాక నన్ను చూసిన నాగేశ్వర్రావు తనతోపాటు రమ్మంటూ సైగచేసి ఆ మర్రిచెట్టు నీడలోకొచ్చి సిగరెట్ వెలిగిస్తూ, "నీతో చేద్దామనుకుంటున్న కొత్త ప్రాజెక్ట్ గురించి మాటాడదామని కబురుచేస్తే ఇంత లేటుగా వచ్చావేంటయ్యా?" అన్నారు.

"బస్సులో వచ్చేటప్పటికి లేటయ్యిందండీ."

"నాకు చెప్పుంటే కారు పంపేవాడ్ని గదా... ఐనా బళ్లన్నీ ఇక్కడ బ్లాకయిపోయినియ్యిలే..."

"పాట బావుందండీ."


"ఇళయరాజా గదా?"

"కమలహాసనేసుకున్న బట్టలు చాలా పూర్‌గా చాలా నేచురల్‌గా ఉన్నాయండీ."

దగ్గిన నాగేశ్వర్రావుగారు, "మన కళ్లకలా కనిపిస్తున్న ఆ పైజామా లాల్చి మౌంట్‌రోడ్లో వున్న ఒక ఖరీదైన షాపులో తయారైంది. అసలు దాని ఖరీదెంతో చెపితే మూర్ఛొచ్చి మట్టిలో పడిపోతావు," అన్నారు.

"కాస్ట్యూమ్ డిజైనరెవరండీ?" అడిగాను.

కాల్చిన సిగరెట్ మూలకి విసిరేసిన నాగేశ్వర్రావు గారు, "వాళ్లావిడ వాణీగణపతిగారుగానీ, ఈ కొనడాలూ, కుట్టించడాలూలాంటి పన్లు చేసేది టైలర్లు. ఎందుకంటే పెద్ద పెద్ద షాపుల్లో కొంటే బోల్డన్ని కమీషన్లు గదా వాళ్లకి... మొన్నామధ్య హైదరాబాదు



రవీంద్రభారతిముందు తీసినపుడు జరిగింది తల్చుకుంటే అదోలాగయిపోతుంది మనసు."

"ఏవయిందండీ సీను బాగా రాలేదా?" అడిగేను.

"సీనుకేం బ్రహ్మాండంగా తీసేరు మన డైరెక్టర్ గారు. దాని గురించి కాదు. నే చెప్పబోయేది హీరో కమల్‌హాసనేసుకున్న చెప్పుల గురించి".

"చెప్పులకేవయిందండీ?"

"ఏవయిందో సింపుల్‌గా చెపితే కుదరదు విను. ఆ హైదరాబాదు టైపు రిక్షాలో రవీంద్రభారతి దగ్గరకి హీరో వచ్చే సీను. అది కొంచెం ఎత్తులో ఉండటం వల్ల రిక్షా దిగిన కమలహాసన్ దాని వెనక్కొచ్చి పైకి తోసుకుంటా వెళ్లాకా ఆ రిక్షావోడికి డబ్బులిచ్చేసేకా లోపలికెళ్తుంటే చెప్పులు మర్చిపోయారండీ అంటా ఆ రిక్షావోడి వేషమేసిన మన దోబీ మరిడయ్య విసిరితే అందుకున్న కమలహాసన్ ఆటిని చూస్తే అందులో ఒక చెప్పుకి సోల్ అంతా అరిగిపోయి అంగుళం సైజు కన్నం పడిపోడంతో సిగరెట్టు పీక దూరిపోయుంటుంది," అంటూ ఆగారు.

"బానే ఉంది గదండీ?" అన్నాను.

"బావుండడంగాదయ్యా పరమ పాతబడిపోయున్న ఆ చెప్పు రేటెంతో తెల్సా?"

"ఎంతండీ?"

"చాలా రేటు. మద్రాసులో మెట్రోనించి తెప్పించిన ఆ ఖరీదైన చెప్పుల్ని పరమపాతగా, రోతగా తయారుచేస్తుంటే చూడ్డానికెంత ఇబ్బందయ్యిందో తెల్సా?" అంటుంటే కళ్లముందు కనిపిస్తుంది దృశ్యం.

"ఇదంతా నీకెందుకు చెప్తున్నానంటే రేపొద్దుట నీ షూటింగప్పుడు వేస్టు ఖర్చులు పెట్టవని."

"నాకిచ్చేది అర్థణా బడ్జెట్టు. ఐనా నాకిలాంటి ఆలోచన్లు రావులేగానీ..." అంటా ఆగి, "ఇలాంటివా కమలహాసన్ నోటీసు కెళ్లవంటారా?" అన్నాను.

"వెళ్లవు. వెళ్లడమే జరిగితే... రూపాయి ఖర్చుపెట్టనివ్వడు ప్రొడ్యూసర్ని," అంటా వుంటే లంచ్ బ్రేక్ టైమయ్యింది.

అంతా భోజనాలకొస్తావుంటే తమతోపాటు ఇంటికి తీసుకెళ్లిన ఆ ఏడిద నాగేశ్వర్రావుగారు, "ఇదిగో ఇతనిచ్చిన ఆ నవల చదివావా?" అంటా అరిచేరు. లోపలున్న ఆ జయలక్ష్మిగారు, "ఇంకా సగముంది," అన్నారు.

"అయితే రేపు రాత్రి చాలా మాట్లాడుకోవాలి గానీ, పొద్దుట కారు పంపిస్తాను బయల్దేరి లొకేషన్ కొచ్చేసెయ్," అన్నారు.

ఆ మర్నాడు మధ్యాహ్నం భోజనాలయ్యాక, "ఇప్పటిదాకా తీసిన మా సినిమాలకి నువ్వు అసిస్టెంట్ డైరెక్టర్‌వి. ఈ సినిమాకి కూడా ఏదోటి చెయ్యి," అన్నారు నాగేశ్వర్రావుగారు.

"అల్రెడీ డైరెక్టరయిపోయాను అన్న అహం నాకేం లేదండీ," అన్నాను.

"అది తెల్సుగాబట్టే ఈ ముక్కంటున్నాను."

"ఈ సినిమా షూటింగ్ చాలావరకూ అయిపోయిందిగదా ఇప్పుడేం చెయ్యమంటారు?"

"మన పబ్లిసిటీ ఆర్టిస్ట్ గంగాధర్‌దగ్గరకెళ్లి పోస్టర్ డిజైన్లు ప్లాన్ చెయ్యి. నీకాపని బాగా వచ్చుగదా?"

"అలాగే ఐతే..."

సాయంత్రందాకా వర్క్ అయ్యాక టిఫిన్ బ్రేక్ ఇచ్చారు. ఆవేళ రాత్రి కూడా ఉంది షూటింగ్. కమల్‌హాసన్ నూతిమీద డ్యాన్స్ చేస్తా పాడే తకిట తధిమి సాంగంట.

ఐతే ఇవ్వాళ కూడా నాగేశ్వర్రావుగారితో మాటాడ్డం కుదరదేమో అనుకుంటుండగా ఒక అరుగుమీద కూర్చున్న కమల్‌హాసన్ దగ్గరకి నన్ను తీసుకెళ్లి పరిచయంచేసిన నాగేశ్వర్రావుగారు, "ఇతను మీ అన్నయ్యగారమ్మాయిని పెట్టి ఒక సినిమా తీశాడు" అన్నారు.

"ఏం సినిమా?" అన్నారు కమల్.

వివరంగా చెప్పిన నేను, "దాని ఎడిటింగ్ మీ ఇంటిపైనే చేశాం," అన్నాను

"అలాగా! నాకేం తెలీదే... ఔనూ... ఆంధ్రాలో ఎక్కడా మీ ఊరు?" అడిగారు.

"రాజమండ్రి అవతల పసలపూడి అనే విలేజ్."

"పెద్దాపురం తెలుసా?"

"తెలుసు... మీరుగానీ వెళ్లేరా?"

"లేదు విన్నానంతే," అన్న కమలహాసన్ ఇంకా చాలా సినిమాల గురించి మాట్లాడాకా, "అసలు రామూ కరియత్ తీసిన చెమ్మీన్ చూశావా?" అన్నారు.

"లేదుగానీ తగళి శివశంకర పిళ్లై రాసిన ఆ నవలని గన్నవరపు సుబ్బరామయ్య చేసిన తెలుగు అనువాదం చదివేను," అన్నాను.

"అవునా! తమిళం నుంచి తెలుగు ట్రాన్స్‌లేషన్స్ ఏం చదివావు?"

"జయకాంతన్‌గారు రాసిన కొన్ని సమయాల్లో కొందరు మనుషులు. అదే సిల నేరంగిళిల్ సిలమణి దరగళ్."

"ఇంకా?"

"నాకు రమణ మహర్షి అంటే చాలా ఇష్టం. వారి ఆత్మకథ చదివాను."

అంతసేపూ నిలబడున్న నన్ను కూర్చోమన్నారు.

"మీకు వరల్డ్ ఫిల్మ్ నాలెడ్జి చాలా ఎక్కువుందని విన్నాను," అన్నాను.

నవ్వేసిన కమలహాసన్, "ఏదోలే చిన్నప్పట్నించీ ఈ ఫీల్డ్లోనే ఉన్నానుగదా! నువ్వు కూడా ఏమన్నా చూశావా? గొడార్డ్ క్లాసిక్ వీకెండ్ చూశావా?" అన్నారు.

"చూసేనుగానీ అసలర్థం కాలేదు. నాకు బాగా అర్థమైన సినిమా అకిరా కురసోవా తీసిన దెర్సు ఉజ్లా... సినిమా అంటే అదీ అనిపించింది," అన్నాను.

నవ్వేసిన కమల్, "నిజమే! గొడార్డ్ ఫిల్మ్స్ కొంచెం ఏబ్‌స్ట్రేక్ట్‌గా ఉంటాయి. క్లాడ్ చాబ్రోవ్ 1959లో తీసిన ఎ డబుల్ టూర్, 1971లో తీసిన జస్టే అవంత్ లా నూయిట్, 74లో తీసిన నాడా చూడు. మళ్లీ ఎప్పుడన్నా కలుద్దాం," అంటుండగా సినిమాటోగ్రాఫర్ నివాస్ షాట్ రెడీ చెప్పడంతో లేచారు.

రెయిన్ ఎఫెక్ట్‌లో చాలా ముమ్మరంగా సాగుతుంది సాంగ్ షూట్. రాత్రి ఎనిమిది దాటేయడంతో ఇందాకనుకున్నట్టు ఇవాళింకా నాగేశ్వరావుగారితో మీటింగిక కుదరదులే అని మళ్లీ అనుకుంటుండగా నా భుజమ్మీద చెయ్యిపడింది. చూస్తే నాగేశ్వర్రావు గారు. "షూటింగ్ తెల్లవార్లూ ఉంటది మనం బయల్దేరదాం పద," అంటూ ఆగిన ఆ అప్పలరెడ్డి కారెక్కితే ఆయన పక్కన కూర్చున్నాను.

స్నానం అదీ చేసొచ్చి ఫ్రెష్షయిన నాగేశ్వర్రావు గారు బీరువాలోంచి బాటిల్ తీసి టీపాయ్‌మీద పెడతా, "నవల మొత్తం చదివిందంట మా జయ. దాన్ని మన బ్యానర్లో సినిమా చేద్దాం. *శంకరాభరణం* తీసిన మన పూర్ణోదయలో నువ్వు చెయ్యబోయే సినిమా ఎంత స్టాండర్డ్‌లో ఉండాలో నిమిషనిమిషం గుర్తు చేసుకుంటుండాలి అర్థమయిందా?" అన్నారు.

నా మనసు లోపల పండగ జరుగుతుంది. ముత్యాల మతాబులు వెలుగుతున్నాయి. వెన్నెల్లో ఒంటరి పడవ ఎక్కిన నేను పాపికొండల మధ్యలో విహారం చేస్తున్నాను. ఉదయ రవిచంద్రిక రాగం బేంబూ ఫ్లూట్ మీద విహారం చేస్తూ నా చుట్టూ కల తిరుగుతుంది.

"మన జంధ్యాలగారిలాంటి రైటర్స్ చాలా బిజీ. ఎవరన్నా కొత్త రైటర్ని వెతుక్కో ఓ పదివేలిద్దాం.



మంచిరోజు చూసుకుని మన మేడ మీద స్క్రిప్ట్ పని మొదలెట్టు,'' అన్నారు.



క్యారెట్ ముక్కల పళ్లెంతో అప్పుడే లోపలికొచ్చిన జయలక్ష్మిగారు, ''నెలైతే ఇంటి ఖర్చులుంటాయిగదా వంశీకి. అసలు మీరు ఎంతివ్వాలనుకుంటున్నారో ఇందాక నాతో అన్నది చెప్పేసెయ్యండి తనకి,'' అన్నారు.

''ఔనుగదా మర్చిపోయాను,'' అనుకుంటూ నాకేసి చూస్తా, ''లేచావేంటీ కూర్చో,'' అన్నారు.

''పొద్దోయింది. ట్రస్ట్ పురం వెళ్లాలి తను. తొందరగా చెప్పేసి పంపెయ్యండి,'' అంటా పళ్లెవక్కడ పెట్టేసెళ్లారు.

''మొన్నటి సినిమాకి ఎంతిచ్చేరు నీకు?'' అన్నారు నాగేశ్వర్రావుగారు.

''నెలకి ఆరొందల ఏభై,'' అన్నాను.

''మన కంపెనీలో వెయ్యి తీసుకో నెలకి... కథ, ట్రీట్‌మెంటు, డైరెక్షన్‌కి పాతికవేలు. ఇలా నెలనెలా తీసుకున్నాకా బ్యాలెన్సు చివర్లో తీసుకో,'' అన్నారు.

''మధ్యలో ఏవన్నా అవసరమొస్తే అడగండి వంశీ,'' అన్నారు మళ్లీ వచ్చిన జయలక్ష్మిగారు.

పరమానందపడతా వెలిగిపోతున్న కళ్లతో ఆ కటిక చీకట్లో వెళ్లిపోతుంటే పక్కనే ఆగింది అప్పలరెడ్డి నడుపుతున్న కారు.

''ఏంటీ?''

''మిమ్మల్ని డ్రాప్‌చేసి రమ్మన్నారు అమ్మగారు.''

*

రైటర్ సత్యాంద్‌గారు, జంధ్యాల కల్సి సినిమా కథలు చేసి అమ్ముతున్నారు. ఎన్టీ రామారావుగారి బామ్మర్దికి బామ్మరిదయిన రాంబాబు (యు.ఎస్.ఆర్. మోహనరావు) గారు తీసిన బొమ్మా బొరుసే జీవితం సినిమాకి కథ వీళ్లిద్దరూ రాసి అమ్మిందే.

ఐతే, ఈ కథల పని చేస్తున్నప్పుడు వీళ్లకి అసిస్టెంటుగా ఉండటానికి విజయవాడ సిరీస్‌రాజుగారి కంపెనీలో మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిచేస్తున్న సాయినాథ్ అనే అతన్ని తీసుకొచ్చేరు.

ఇంగ్లీష్ సినిమాలు చూసి బాగా అర్థం చేసుకునే అలవాటున్న ఆ సాయినాథ్ ఏ ఇంగ్లీష్ సినిమా చూసినా అయిదు నిమిషాల్లో దాని కథ అద్భుతంగా చెప్పే ప్రాక్టీస్ చేసేడు.

జంధ్యాలగారింట్లో నాకు పరిచయమైన ఈ సాయినాథ్ ఆవేళ నన్ను కలిసి, ''పూర్ణోదయా బ్యానర్లో మీరు సినిమా చేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు బయట,'' అన్నాడు.

ఐతే ఏంటన్నట్టు చూశాను.

''నన్ను మీరు రైటర్‌గా పరిచయం చేస్తే నాకో గొప్ప ఛాన్సవ్వుద్ది,'' అన్నాడు.

''మీరు ట్రాన్స్‌లేటరంతే, రైటర్ కాదుగదా?'' అన్నాను.

''లేదండీ విజయవాడ రేడియోస్టేషన్లో కోణార్కొచ్చింది అన్న నాటిక రాశాను,'' అన్నాడు.

ఆలోచించిన నాకు, 'పెద్ద రైటర్లంటే కష్టం ఎవరైనా కొత్తోడ్ని చూసుకో. పైగా నువ్వే రైటర్‌విగదయ్యా,' అన్న నాగేశ్వర్రావుగారి మాటలు గుర్తుకొచ్చి, ''చూడండి సాయినాథ్‌గారూ... నాక్కొంచెం రాసే అలవాటుండటంతో ఇంకో రైటర్ అవసరం లేదు నిజానికి. ఇంకో మనిషి ఉంటే బాగుంటుంది అని ప్రొడ్యూసర్‌గారు అనడంతో సబబే అనిపించి మిమ్మల్ని పిలిచేను. మీకు డైలాగ్ రైటర్ టైటిలేస్తాను నాతో పాటుండండి. మీరు సరే అంటే ఫలానా రోజు నించి ఆఫీస్‌కి రండి,'' అనడంతో సంస్కారి ఐన అతను 'సరే' అన్నాడు.

మహల్లో కోకిల నవల చదివాక దీన్ని సినిమాకెలా మౌల్డ్ చెయ్యాలి అంటూ కిందామీదా పడ్తున్న నాకు ఒక దారి కనిపించింది.

ఒకటి రెండు రోజులపాటు ఆ దారమ్మటే ప్రయాణం చేసి వెనక్కొచ్చిన నాకు ఇది బానే ఉంది

రేపట్నుంచి ఆర్టరెయ్యొచ్చు అనుకుని మొదలెట్టిన రెండో రోజు నవలలో రాసుకున్న చందర్ భార్య దయ క్యారెక్టర్ మొత్తం ఎగిరిపోడంతో ఆర్టిస్ట్ అన్నపూర్ణ గుర్తు కొచ్చేరు. నవల మొత్తం చదివేసేక చాలా హుషారుగా నా దగ్గరకొచ్చి, "ఆ దయ వేషం నేను చేస్తానబ్బాయ్," అన్న అన్నపూర్ణే అస్తమానూ గుర్తుకొస్తుండడంతో, 'అయ్యో పాపం' అనుకున్నాను.

రాత్రి పగలనక రాసుకుంటూ పోతున్నాను.

ఒక మంచిరోజు చూసుకుని వచ్చి నా ఎదురు గుండా కూర్చున్న సాయినాథ్ ఏవన్నా చెపుతానని సైలెంట్‌గా చూస్తున్నాడు. సాగరసంగమంలో ఫస్ట్ టైమ్ వేషమేస్తున్న బాలూగారి చెల్లి శైలజ నాగేశ్వర్రావుగారి అమ్మాయి ప్రమీలగారి కోసం వచ్చేప్పుడు నాక్కూడా పరిచయమయ్యి ఇళయరాజా మ్యూజిక్‌లో తాను పాడిన పాటల గురించి చెపుతూ, "మీకెవరు మ్యూజిక్కు?" అంది.

"ఇళయరాజా."

"బాగుంటది. ఇప్పుడంతా రాజా మ్యూజిక్కే ఇష్ట పడుతున్నారంటుంటే ఔనౌనంటూ వస్తున్నారు ప్రమీలగారు."

ఇలా సాయంకాలాలప్పుడు వీళ్లతో మాట్లాడ్తానే పదహారు రోజుల్లో స్క్రిప్టు మొత్తం ఫినిష్ చేసేసిన నేను కిందికెళ్లి జయలక్ష్మిగారికి చెప్పొచ్చేను.

షెడ్యూలయ్యాక ఒకసారి అమలాపురం అవత లున్న వాళ్ల కందికుప్ప వెళ్లొచ్చిన నాగేశ్వర్రావుగారి అల్లుడు బాబ్జీగారికి చేసిన సినిమా కథ చెపితే, "భలేగుంది," అన్నారు.

మొన్న తీసిన మంచుపల్లకీ సినిమాకి ఎగ్జి క్యూటివ్ ప్రొడ్యూసరైన వేమూరి సత్యనారాయణ గారికి చెపితే, "క్లాసిక్," అన్నారు.

కానీ, ఆ రోజు పొద్దున కారు రాలేదు.

ఒకట్రెండు రోజులు చూసిన నేను, 'ఇదేంటీ?' అనుకుంటా వాళ్లింటికెళ్తే సాగరసంగమం ఎడిటింగ్‌లో బిజీగా వున్నారు నాగేశ్వర్రావుగారు అని తెల్సింది. జయ లక్ష్మిగార్ని పలకరిద్దామనెళ్తే లోపల చాలా పనుందని వాళ్లూరు నించొచ్చిన పనిపిల్లతో కబురుచేసేరు. బలివాడ కాంతారావుగారు రాసిన, దగాపడిన తమ్ముడు నవలకోసం పాండీ బజార్లో ఉన్న రాణీ బుక్‌సెంటర్ కెళ్తున్నపుడు కనిపించిన డ్రైవర్ అప్పలరెడ్డి చెపితే తెల్సింది-

ఆ పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ నిర్మాతైన ఏడిద నాగేశ్వర్రావుగారు నాతో సినిమా చెయ్యడంలేదు అని.

*

నాలుగైదు రోజులు గడిచిపోయినియ్యి.

పాండీ బజార్లో ఆ డ్రైవర్ అప్పలరెడ్డి చెప్పింది నిజమే. నాతో సినిమా చెయ్యడంలేదు నాగేశ్వర్రావు గారు. ఇదే ఇంకో డైరెక్టరైతే పిల్చి మొఖంమీదే చెప్పి పంపేసేవారు. నామీద ఎఫెక్షనూ ,చనువూ ఉన్నాయి గాబట్టి చెప్పడానికి కొంచెం వెనకా ముందూ ఆడ్తున్నట్టున్నారు. అందుకే కబురు చెయ్యలేదు.

మొన్న నేను డైరెక్ట్ చేసిన మంచుపల్లకీ సినిమా సరిగ్గా పే చెయ్యలేదు గాబట్టి బయ్యర్లూ, డిస్ట్రి బ్యూటర్లూ ఆ కుర్రోడితో సినిమా అంటే మాకు ఇంట్రస్ట్ లేదనుంటారు అందుకే ఇలా డ్రాపయి పోయేరు.

నిజమే... ఇది వ్యాపారం. వాళ్లని అపార్థం చేసుకోక్కర్లేదు. అసలాళ్ల కుటుంబం నన్నెంతో ప్రేమగా చూసింది అది మర్చిపోతే ఎలాగా?

"సరే, ఆ మధ్య అనుకున్నట్టే మళ్లీ అసిస్టెంట్‌గా పని మొదలెడదాం. బాపినీడుగారి విజయపత్రికలో పని మానేసిన నాయుని కృష్ణమూర్తిగారు ఫ్యామిలీ మెయింట్‌నెన్స్ కోసం డిటెక్టివ్ నవలలు అచ్చేసే ఎమ్వీఎస్ పబ్లికేషన్‌కెళ్లి పిల్లల నవలలు రాస్తున్నాడు. నేనూ ఆ పని చేస్తే ఆకలి బాధలు తప్పుతాయి అందులోకీ చిన్న పిల్లొకటుంది మాకు.

ఇలా అనుకుంటూ ఆ ట్రస్ట్‌పురం వీధుల్లో కల తిరుగుతా కాళ్లు లాగినపుడు ఇంటికొచ్చి కటకటాల వెనకాలున్న చాపమీద దొర్లుతున్నాను.

ఆ సాయంత్రం కారు డ్రైవరు అప్పలరెడ్డితో పాటొచ్చిన బాబ్జీగారు, "వంశీ" అంటా పిల్చేరు.

లేచి బయటికొచ్చిన నాతో, "బట్టలు వేసుకోండి

# కోకిల వేషానికి రాధ



బావ రమ్మంటున్నారు," అన్నారు.

అసలే చాలా మృదువుగా మాట్లాడే బాబ్జీగారు మరింత మెత్తగా మాట్లాడ్తుంటే ఇంకేం మాటాడకుండా తయారయిపోయిన నేను ఆయన పక్కనే కూర్చున్నానో లేదో మరి కారు పోనిచ్చేడు వంతెన దిగాక వచ్చే ఆ ఏడిద నాగేశ్వర్రావుగారింటి వైపు.

ఆ ఏడిద నాగేశ్వర్రావుగారి ముందు కూర్చున్న నాతో ఇన్నాళ్లూ కారు ఎందుకు పంపలేదూ ఏమా జరిగిన కథలాంటివేం నాకు చెప్పడంలేదు. ఇందాకటికి ముందునించీ ఇన్నాళ్లూ ఏం జరిగిందో ఏం మాటాడకుండా, "రేపొద్దుట విజయకృష్ణా థియేటర్లో డబ్బింగ్ చెపుతున్నారు చిరంజీవిగారు. సినిమా చేస్తారేమో వెళ్లి మాటాడిరా హీరోని ఫైనలైజ్ చేద్దాం," అన్నారు.

ఆ మర్నాడెళ్లి డబ్బింగ్ చెపుతున్న చిరంజీవి గారితో మాటాడొచ్చిన నేను, "మొన్న సినిమా బాగా పే చెయ్యలేదు గాబట్టి ఆయన నాతో చెయ్యరండీ... ఇంకోసారాయన్ని కలవక్కర్లేదు," అన్నాను.

ఆ తర్వాత మూడు నాలుగు రోజులు గడిచాక దేశంలో దొంగలు పడ్డారు సినిమా షూట్ విజయ గార్డెన్స్‌లో జరుగుతుందని తెల్సి అందులో హీరో సుమన్‌ని కలిశాం.

అతన్నే సూటిగా చూసిన నేను కాసేపు ఆ సుమన్‌తో మాటాడి కారెక్కాకా, "అతను నేననుకున్న హీరో రాజు వేషానికి బాగుంటాడండీ," అన్నాను.

రాత్రి వాళ్లింటి బాల్కనీలో కూర్చున్నపుడు, "ఆ సుమన్ ఓ.కే. ఇంకా మిగిలిన క్యారెక్టర్స్‌కి ఎవరెవర్ని అనుకున్నావో చెప్పు?" అన్నారు.

"పగటి వేషగాళ్ల నాయకుడు వేషానికి సాక్షి రంగారావు, ఇంకా రాళ్లపల్లి, దమ్మూ, సరోజా వీళ్లు ఆ టీమ్," అని ఆగాను.

"ఇంకా మిగిలినోళ్ల లిస్టు?"

"యువరాజు చందర్‌కి శరత్‌బాబు, లాయర్‌కి జె.వి. సోమయాజులు, దేవదాస్‌కి భానుచందర్, తిలక్ వేషానికి మొన్నా శుభలేఖలో వేసిన సుధాకర్ అనే కొత్త తను, అందరికంటే ముఖ్యంగా హీరోయిన్ కోకిల వేషానికి రాధ. ఇంకా మిగతావి చిన్న చిన్న వేషాలు," అంటా ఆగేను.

"రేపు సాయంత్రం రా మిగిలినోళ్ల గురించి మాటాడుకుందాం," అన్నాక బయల్దేరిన నేను మర్నాడు సాయంత్రమొచ్చాను.

"ఆ రాధకి లక్ష రూపాయిలంటయ్యా. మన హీరోయిన్ బడ్జెట్టు అంత లేదు. ఎవరన్నా కొత్త మ్మాయిని చూడు ఎనిమిది నుంచి పదివేలదాకా ఇద్దాం," అన్నారు.

ఆ చిక్కటి చీకట్లో చప్పుడు లేకుండా ఆలోచిస్తున్నాను.

"ఇంకా దేవదాసు వేషానికి ఆ సుధాకర్నీ, తిలక్ వేషానికి మా రాంబాబు (ఏడిద శ్రీరామ్)నీ వేద్దాం బా," అన్నారు.

మొత్తమంతా విన్నాకా ఆయన్తో చనువుంది గాబట్టి కాసేపు గట్టిగా వాదించేనుగానీ నా మాటలేం చెల్లడంలేదు. మరీ గట్టిగా మాటాడితే ప్రాజెక్టుండదని అనిపిస్తుంది.

ఇలా స్పష్టంగా ఆలోచిస్తుంటే, "మెయిన్ పాయింటు... నీ నవలని సినిమా స్క్రిప్ట్ చేశావ్ గదా? అదెప్పుడు విందాం?" అన్నారు.

"ఎప్పుడన్నా సరేనండి" అన్నాను.

"ఇప్పుడు చెప్పగలవా? మూడ్ ఉందా?"

"సినిమా ఫీల్డ్లో మూడ్‌లు పనికిరావంటగదండీ... నా లోపలెలాగున్నా ఇప్పుడు చెప్పమంటే చెప్పేస్తాను."

."సరే... ఇప్పుడే వినేస్తే నేను మాటాడాల్సింది మాటాడేస్తాను. ఎందుకంటే మిగతా పన్లన్నీ రేప ట్నుంచి మొదలెట్టాలని ఇందాక మా బాబ్జీతో డిస్కస్ చేశాన్లే."

క్షణాలసేపు చిన్నపాటి గ్యాప్ ఇచ్చిన నేను మరి చెప్పడం మొదలెట్టేను. చాలా కుతూహలం కనబరుస్తా వింటున్న ఏడిద నాగేశ్వర్రావుగార్ని ఎవరూ డిస్టర్బ్ చెయ్యటంలేదు. మాటాడే పనుందంటా వచ్చి ఆపడం లేదు.

తను చెప్పే కథలో విషయం లేనప్పుడు కఠిన శబ్దాల్ని ఉపయోగించి బోల్డంత బిల్డప్ ఇస్తాడంట సినిమా కథకుడు. అసలు అందంగా ఉన్న అమ్మాయికి విలువైన బట్టలూ, నగలూ అక్కర్లేదంట. ఎప్పుడో ఎక్కడో రాసిన మేం నాన్నగారు అని పిల్చే చలంగారన్న మాటలు గుర్తుకొచ్చి అచ్చం మా దక్షిణ గోదావరి భాష, మా పసలపూడి యాసాగోసా కలిపి కథ చెప్పుకుంటా పోయిన నేను పూర్తి చేసేటప్పటికి చాలా రాత్రయ్యింది.

కొత్త సిగరెట్ అంటించి ఆలోచిస్తున్న నాగేశ్వ ర్రావుగార్ని మరి పలకరించకుండా అలా బాల్కనీ గ్రిల్ దగ్గరకెళ్లి నిశ్శబ్దంగా ఆకాశంలో మెరుస్తున్న చుక్కల్ని చూస్తున్న నాకు వీటికి శబ్దాలు చేసే లక్షణాలుంటే ఎంత బావుణ్ను? అనిపించింది. వాటికంటే ఇంకా బాగుండాలంటే ఒకో చుక్కకీ ఒకో రాగం అన్నమాట. మహానందంతో మెరిసిపోతున్న ఆ చుక్కని చూస్తా దానికి 'హంస భ్రమరి' అన్న రాగం పేరుపెడితే ఎంత బాగుంటుందీ? అనిపించింది. ఏభై ఎనిమిది హేమ వతి మేళకర్తరాగానికి జన్యరాగం ఈ హంసభ్రమరి పేరు ఎవరైనా కొత్త హీరోయిన్‌కి పెడితే బాగుంటుంది గదా? అనుకుంటుండగా పిల్చిన నాగేశ్వర్రావుగారు, " బాగుందయ్యా. కానీ, క్లైమాక్సు మార్చు. హీరో రాజు బతకాలి," అన్నారు.

"అప్పుడు ప్రీ క్లైమాక్స్నుంచీ మార్చుకుంటూ రావాలి. ఇవన్నీ చేస్తే క్లాసిక్ ఫీల్ మొత్తం పోతుంది."

''ఎవరు చచ్చిపోతే నవరంగ్ క్లాసిక్ అయ్యింది?"

"వైజయంతిమాల చచ్చిపోతే మధుమతి క్లాసిక్ అవ్వలేదా? అసలుకొస్తే క్లాసిక్ కాదు. ఫీల్... మనసు లో మారుమోగే వేదన. అందుకోసం నేను చేసిన ఈ స్క్రిప్టులో హీరో చనిపోవాలి."

"పొద్దోయి పెద్ద పెద్ద ఆర్గ్యుమెంట్లు పెట్టకు. మార్చు. నాకు హీరో బతకాలి" అంటా లేచెళ్లిపోయేరు.

ఆలోచనల్లకి సంబంధించిన అవస్థలతో ఆ చీకట్లో నడుచుకుంటా ట్రస్ట్ పురంలో వున్న మా ఇంటికెళ్లిన నేను, అక్కణ్ణించి ఆఫీసుకొచ్చి ఎన్ని రాత్రుళ్లూ పగళ్లూ పగబట్టినట్టు ఆలోచించినా ఫస్ట్‌టైమ్ రాసిన క్లైమాక్స్‌లా రావడంలేదు. అసలా స్క్రిప్టులో నాకు నచ్చిందే క్లైమాక్స్. అరక్షణంలో ప్రేమించిన మొదటి అమ్మాయి లాగ అదితప్ప ఇంకేది ఆలోచించినా రోతగా ఉంటుంది నాకు.

నాతోపాటు చాలామంది సీనియర్ రైటర్లు, కె. బాలచందర్‌గారి రైటరైన అనంతుగారు. వీళ్లందరితో పాటు కూర్చుని చేసిన క్లైమాక్స్‌ని ఆవేళ నాగేశ్వర్రావు గారికి చెపితే, "చాలా బాగుంది. దీనికి ఫిక్సయిపోదాం" అన్నారు.

"అలాగా" అనేసి ఎటో చూస్తుంటే, "సినిమాకి మంచి పేరు పెట్టవయ్యా... 'శ'తో గానీ 'స'తోగానీ మొదలవ్వాలా టైటిల్," అన్నారు.

"ఇది కన్నడంలో వచ్చింది... శరపంజరం"

"మనం తీసేది తెలుగు సినిమా కదయ్యా వంశీ?"

గురువు విశ్వనాథ్‌గారి సీతామాలక్ష్మి హిందీ వెర్షన్ టీవీలో వస్తుందా సాయంత్రం. గుల్జార్ అసిస్టెంట్ డైరెక్ట్ చేసిన సినిమాకి 'సితార' అని పెట్టారు ఆ పేరు.

ఇది నాగేశ్వర్రావుగారికి చెప్పేటప్పటికి, "బాగుంది. ఈ పేరుతో సినిమా పత్రిక కూడా ఉంది గాబట్టి జనానికి కనెక్టవుద్ది. రిజిస్ట్రేషన్‌కి మంచి రోజు చూసి మేనేజర్ జగ్గారావుని ఛాంబర్‌కి పంపిద్దాం," అనేసెళ్లిపోయారు.

*

ఈ యుగానికో అద్భుతం అని నాకనిపించే ఇళయరాజా దగ్గరకెళ్లాం.

మొన్న సీతాకోకచిలక దాకా బెల్‌బాటమ్ ప్యాంటూ షర్టూ హిప్పీ క్రాపులో ఉండే ఆయన వేషం మొత్తం మారిపోయేటప్పటికి రెప్పార్పకుండా చూస్తున్నాను.

కొత్తగా ఆయన దగ్గరకొచ్చే డైరెక్టరు ఏదో చేస్తాడన్న ఇదితో వాడ్ని చాలా ఎంకరేజ్ చేసే రాజాగారు నవ్వుతా నన్ను చూసి, “కథ ఏమి? చెప్పు?” అన్నారు.

కథ చెప్పడం ఇప్పటిక్కూడా ఏమాత్రం రాని నేను నోటికొచ్చింది చెప్పాను. ఎండపొడ తగలకుండా ఒక చీకటి రాజమహల్లో తచ్చాడే కోకిల అనే కథానాయిక తన గుంపుతోపాటొచ్చి వాళ్ల కోటముందు వేషాలుగట్టే పగటి వేషగాడ్ని వాళ్ల కిటికీ రంగుల అద్దాల్లోంచి చూసి ఇష్టపడ్తుంది అన్నది నచ్చేసినాయన “బాగుంది లైను. ఇవాళ ఇంతవరకూ రాని పాటని చేద్దాము,” అంటూ, ‘కుకుకూ కోకిల రావే’ పాట ట్యూన్ చేశారు. దాని తర్వాత చాలా చేస్తుంటే నా గురువు భారతీరాజాగారు నిలక్‌గళ్ సినిమాకి చేసిన గౌరీ మనోహరి రాగంలో పాట గుర్తుచేసి నా సన్నివేశం చెప్పాను.

“దాన్ని నీ సిట్యువేషన్‌కి మార్చాలంటే ఈ ట్యూన్ సెకండాఫ్ మార్చాలి మరి,” అంటూ హార్మోనియం మెట్లమీద వేళ్లు పెడితే వెన్నెల్లో గోదారీ అందం అంటూ రాశారు వేటూరి.




ప్రసాద్ ఓల్డ్ థియేటర్లో పూజ, ముహూర్తం సాంగ్ ఇదే.

*

“కెమెరామెన్ ఎవర్ననుకుంటున్నావయ్యా?” అంటే ‘రఘు’ పేరు చెప్పేను.

“తెల్పతను సిరిసిరిమువ్వప్పుడు చేరాడు వి.ఎస్.ఆర్. స్వామిగారి దగ్గర... మరైతే నీకు మేచ్ అవుతాడా?” అన్నారు.

“కల్సి చేద్దామని చాన్నాళ్లనించి అనుకుంటున్నాం.”

“సరే ఐతే... మౌంట్ రోడ్ అణ్ణా థియేటర్లో ‘మెల్ల పేసుంగళ్’ అన్న కొత్తోళ్లతో చేసిన తమిళ సినిమా ఆడ్తుంది. మీ ఇద్దరూ వెళ్లి చూసిరండి. రేపు ఆ హీరోయిన్ ఆఫీసుకొస్తది టెస్ట్ చెయ్యాలి మనం,” అన్నారు.

మర్నాడు పొద్దుట గ్రే కలర్ సిల్క్ ఫ్రాక్ వేసుకొచ్చిన కొత్త హీరోయిను నల్లగా ఉంది. ముఖమంతా పెద్ద కళ్లు. తననే చూస్తున్న నేను ఈ పెద్ద కళ్ల మధ్యలో నల్లటి పెద్దబొట్టు పెట్టాలని మొదటిసారి అనుకున్నాను.

ఆ మనిషినే కాసేపు చూసిన నేను, ‘లోతుగా ఆలోచించే బాపతు,’ అనుకున్నాను. నవ్వుముఖం కాదు. మా జనంకోసం నవ్వుతుంటే, “పేరేంటీ?” అన్నాను.

“భానుప్రియ.”


“అసలు పేరయ్యుండదు కదా?”

“ఔను... తమిలోళ్లు పెట్టారు. నా అసలు పేరు మంగభాను.”

“ఇది బాగుంది. మా పసలపూడిలో ఈ పేరుగల దేవాంగుల అమ్మాయుండేది,” అంటూ నేనంటుంటే కాస్త దూరంగా వున్న వాళ్లమ్మ, “మీది పసలపూడాండీ! మాది మీ పక్కనే ఉన్న మండపేట,” అంది.

“ఔనా!!!”

“మండపేట కూడా కాదు దానిపక్కనే ఉన్న చింతలూరు అనుకోండి.”




పిసరంత షాకైన నేను ఆ మర్నాడు ఫోటో సెషన్ పెట్టినప్పుడు క్లోజ్‌షాట్స్ ఎక్కువ తీస్తుంటే సీరియస్‌గా లైటింగ్ చేసుకుంటూపోతున్న రఘు అసలు మాటాడ్డంలేదు.

ఒక పక్కనించి పని చేస్తూనే, "భానుప్రియ పేరు బాగోలేదు నాకు," అన్నాను.

"నాక్కూడా," అంది.

"చివర్లో ప్రియ... శ్రీ... వచ్చేలాగ అప్పుడెప్పుడో పెట్టేవారు."

"ఏవన్నా కొత్తగా మార్చకూడదూ మీరు? హంస భ్రమరి ఎలాగుంటదీ?" అంటే నచ్చలేదనుకుంటాను మాటాళ్లేదా మనిషి. ఆలోచించడం మొదలెట్టిన నేను, "తెలుగులో ఫస్ట్ సినిమా ఏదీ?" అన్నాను.

"ఏదీ లేదని చెప్పాలిగానీ, ఒకటుందని కూడా చెప్పొచ్చు."

"దానికేమన్నా స్టోరీ ఉందాండీ?" అంటూ టిఫిన్ బ్రేకప్పుడడిగితే పొడిపొడిగా చెప్పింది.

"కొత్తోళ్లతో సినిమా మీరే హీరోయిన్, అంటూ చిత్తూరు తీసుకెళ్లేరు మమ్మల్ని. నా సీన్లు హీరోతో గాకుండా ఎవరో కమేడియన్‌తో చేసేస్తుంటే మా అమ్మకి అనుమానం మొదలై ప్రొడ్యూసర్లని అడిగేసింది. నవ్వేస్తున్నాళ్లు మెయిన్ వర్క్ స్టార్టింగ్ ఇదిగో ఇవ్వాళ రేపు అంటున్నారు.

"ఒకరోజు దిగిన అమ్మాయి హీరోయినంట. ఆ అమ్మాయి హీరోల కాంబినేషన్లో లవ్ సీన్లూ, సాంగ్సూ మొదలెడ్తుంటే చూస్తున్న మేం ఆ మోసాన్ని తట్టుకోలేక చెప్పాపెట్టకుండా ఆ అర్ధరాత్రి బయల్దేరొచ్చేశాం," అంటూ చెప్పిందా భానుప్రియ.

సాయంత్రందాకా ఫోటో సెషనయ్యేకా నా ఫ్రెండయిన స్టిల్ కెమెరామెన్ సత్యనారాయణ్ణి 'కాంటాక్ట్ ప్రింట్స్ నాకు చూపిస్తే బ్లో అప్ చెయ్యాల్సిన వేంటో మార్క్ చేస్తాను సత్యం,'' అనేసి కిందకి దిగుతుంటే హాల్లో కూర్చున్న రఘు, "నీతో మాటాడే పనుంది. కొంచెం సీరియస్సు," అన్నాడు.

"చెప్పు. పైకెళదామా?" అన్నాను.

"నా రూమ్‌కెళ్దాం."

ట్రస్టుపురంలోనే అదే సెకండ్ మెయిన్ రోడ్డు చివర్లో ఉంటున్నాడా రఘు. ఇంట్లోకిలాగెళ్లేనో లేదో, "నువ్వు చేస్తున్నది నాకేమాత్రం బాగోలేదు వంశీ," అన్నాడు.

"ఏం చేసేను రఘూ?"

"షూట్‌కంటే చాలా సీరియస్‌గా చేశావీ ఫోటో సెషన్. అసలా అమ్మాయి శరీరం రంగేంటీ... తనయ్యి విశాల నేత్రాలని చాలాసార్లు నువ్వు అనడం విన్నాను. నా దృష్టిలో మిడిగుడ్లు. నువ్వేం చెప్పు నాకేమాత్రం బాగోలేదా మనిషి," అంటూ ఆగేడు.

ఇల్లు తుడుస్తున్న వాళ్ల పనిమనిషి కస్తూరి, "కొంచెం ఆ మూలకెళ్లండి," అంటే మెట్ల దగ్గరకొచ్చి నిలబడ్డాను. మెల్లగా అక్కడికొచ్చిన రఘు, "నువ్వు కష్టపడి తీసిన మొన్నటి సినిమా తేడా చేసింది. పూర్ణోదయాలో నీకో మంచి ఛాన్సు ఇది. దీన్ని చక్కగా ఉపయోగించుకో. పొరపాటునగానీ ఆ అమ్మాయిని పెట్టావనుకో చాలా డిఫెక్ట్సున్న తనని నేను మోల్డ్ చెయ్యలేను," అన్నాడు.

తన పనయిపోయిన కస్తూరి మా పక్కనించెళ్లి పోతుంటే గదిలోకెళ్లేం.

నాకు టీ తెచ్చిచ్చిన రఘు తను కూడా చిన్న గ్లాసులో పోసుకుంటూ, ''జాతర ప్రొడ్యూసర్ సీతారామరాజుగారు తెల్సుగదా నీకు?" అన్నాడు.

"తెల్సు," అన్నాను.

''రేలంగి నరసింహారావుగారి డైరెక్షన్లో తెల్లగులాబీలు అన్న సినిమా తీస్తున్నారు. మొత్తం వర్క్ ఊటీలో. అందులో ఇళవరసి అన్న తమిళ అమ్మాయి చేస్తుంది. తెలుగుకి కల్పన అని మార్చాం పేరు."




"చెప్పు?"

"మన సితార క్యారెక్టర్‌కి ఆ అమ్మాయి చాలా బాగుంటుందనిపిస్తుంది ఆలోచించు... అసలు నిన్నిక్కడికి రమ్మని పిల్చింది అందుకే," అంటూ నేను తాగేసిన గ్లాసుకూడా తీసుకుని కిటికీ గూట్లో పెట్టొచ్చేడు రఘు.

ఆలోచించుకుంటూ అతని రూమున్న ఆ ఫస్ట్ ఫ్లోర్ మెట్లు దిగి నడుచుకుంటూ మా ఇంటికెళ్తుంటే తన లేంబ్రెటా మీద ఎదురొచ్చిన స్టిల్స్ సత్యం, "కాంటాక్ట్ ప్రింట్స్ రావడంతో నిన్నే వెతుక్కుంటూ మనం రెగ్యులర్‌గా టీ తాగే హాలీవుడ్ హోటలు కెళ్లొచ్చాను. ఇలా ఎక్కడికెళ్లావ్?" అన్నాడు.

చెప్పిన నాతో కాంటాక్ట్ ప్రింటొచ్చినట్టు మళ్లీ చెప్పేడు. మేమంతా ఉండేది ఒకే ఇంట్లో. మా పోర్షన్ గేటు దాటాక ఉండే ఈ స్టిల్ సత్యం ఉండే పోర్షన్ ఇంటి ఓనర్స్ గేదెలు కట్టేసే పాకని ఆన్చి వుంటది.

అతనిచ్చిన కాంటాక్ట్ ప్రింట్స్‌ని చాలాసేపు చూసేక వాటిలో కొన్నిటిని బ్లోఅప్‌ల కోసం మార్క్ చేసిచ్చాను.

కొత్తగా పెట్టిన ఆ 7 స్టార్స్ కలర్ ల్యాబ్‌లోంచి చాలా పెద్దపెద్ద ప్రింట్లొస్తే చూసిన నాకు, 'విశాల నేత్రాలు అంటే ఇవే. మిడిగుడ్లు కాదు,' అనిపించింది.

ముందు జయలక్ష్మిగారూ ఆ తర్వాత ప్రమీలగారూ వాళ్ల ముగ్గురబ్బాయిలూ చూసేక చివర్లో నాగేశ్వర్రావుగారు కూడా చూసేరు.

మధ్యాహ్నం తర్వాత ఏదో పనుండి ఇక్కడికొచ్చిన డైరెక్టర్ విశ్వనాథ్‌గారు చూసేరు.

వాటిలో గులాబీ రంగు చీర కట్టుకున్న ఫోటోలు ఏరాను. ఎందుకంటే చీరలోని ఆ రంగు ఆ మనిషి ముఖమ్మీద పడ్డంతో తమాషా అయిన గ్లామరొచ్చింది.

వాటినాయనకిస్తే చాలాసేపు చూసేక తిరిగిచ్చేస్తూ నన్ను చూసి, "ఫోటోజెనిక్ ఫేస్ బాగుందోయ్," అన్నారు.

తలుపు వెనకాల నిలబడ్డ జయలక్ష్మిగారు, "కొంచెం మెల్ల ఉంది గదండీ," అన్నారు.

"మెల్ల ఉంటే అదృష్టంగదమ్మా," అనేసి కారెక్కి వెళ్లిపోయాక నన్ను పిల్చిన నాగేశ్వర్రావుగారు, "ఆ అమ్మాయిని పిల్చి మనం కన్‌ఫర్మ్ చేసుకున్నట్టు చెప్పు వంశీ... రెమ్యునరేషన్ పదివేలు. అదికూడా చెప్పు. మేనేజర్ రాజ్‌గోపాల్‌తో అడ్వాన్స్ పంపిద్దాం," అన్నారు.

హబిబుల్లా రోడ్లో జగపతి పిక్చర్స్ ఆఫీస్‌కి పక్కనే సందులో ఉండే ఆ భానుప్రియకి కబురుచేస్తే వాళ్లన్నయ్యతోపాటొచ్చింది.

ముఖంలో ఆత్రం, కళ్లల్లో కంగారు, గాలి స్పీడుగా పీల్చి వదుల్తోంది.

"మేం తీస్తున్న ఈ సితార సినిమాకి హీరోయిన్ మీరే. మా డైరెక్టరు విశ్వనాథ్‌గారికి మీ ఫోటోలు బాగా నచ్చినియ్యి," అన్నాను.

చాలా లోతైన తన మనసు, లోపల ఎన్ని పల్టీలు కొట్టిందో, ఎన్నెన్ని పిల్లిమొగ్గలేసిందో నాకు పైకి కనిపించడంలేదుగాని, పరమానందంతో తెగ ఊగిపోతా ఒకటే కంగారుపడిపోతా, "శంకరాభరణం సినిమా తీసిన కంపెనీలో నాకు హీరోయిన్ ఛాన్స్ రావడమంటే మాటలుకాదు గదండీ?" అంది.

చప్పుడు రాకుండా పల్చగా నవ్వుతున్న నేను, "ఔనౌను," అన్నాను.

"ఒక్కసారి డైరెక్టర్‌గార్ని పిలిస్తే కృతజ్ఞతలు చెప్పుకుని, వారి కాళ్లకి నమస్కారం పెట్టుకుంటాను."

కంగారుపడ్డ నేను, "డైరెక్టరెవరూ?" అన్నాను.

"అదే మీరు తీస్తున్న ఈ సితార సినిమా డైరెక్టరు కె.విశ్వనాథ్‌గారు."

ఐపోలేదింకా...

www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

కథ

# ఒక భాషాప్రయుక్త అభూతకల్పన

* వి.బి. సౌమ్య



పొద్దున్నే లేచి, వంటావార్పూ చేసి, పిల్లలని స్కూలుకి పంపి, భర్తని ఆఫీసుకి పంపి, అత్తమామలకి వెళ్లొస్తానని చెప్పి, రోజూలాగే మరొక పనిదినాన ఆఫీసుకి బయలు దేరింది కవిత. ఆమె ఒక అంతరిక్ష పరిశోధనా సంస్థలో శాస్త్రవేత్తగా పనిచేస్తోంది. ఆ సంస్థలో వాళ్లది గ్రహాంతర జీవుల గురించి పరిశోధన చేస్తున్న ఒక చిన్న గుంపు. అమెరికాలోలాగ ఈ అంశానికి భారతదేశంలో పెద్ద ఎత్తున ఆర్థిక వనరులు లేకపోయినా, ఒక చిన్న టీమ్‌కి ఈ పరిశోధనల బాధ్యత అప్పజెప్పారు. వీళ్లు తమకి అప్పగించిన ఇతర పనులతో పాటుగా నెలనెలా కొంత సమయం ఈ ప్రాజెక్టుకి వెచ్చిస్తారు అన్నమాట. ఆరోజు ఆఫీసుకి వెళ్లి, ఈ ప్రాజెక్టులో యధావిధిగా పనులు చేస్తూ ఉండగా ఒక కొత్త అంతరిక్ష ప్రసారం వచ్చింది.

ఇలా అప్పుడప్పుడూ ఎక్కడ్నుంచో ఏదో ఒక నిక్షిప్త సందేశం రావడం మామూలే. సాధారణంగా వీళ్లకి వచ్చే సందేశాలు అంత ఆసక్తికరంగా ఉండవు. ఏవో మామూలు రేడియో శబ్దాల వంటివి ఉంటాయి. అయితే, ఈసారి వచ్చిన ప్రసారం వేరేగా ఉంది. దానితో కవితలో కూడా ఓ ఆశ్చర్యం, కుతూహలం కలిగింది. ఈ సందేశాన్ని డీక్రిప్ట్ చేసి చూస్తే, అసలు ఊహించని విధంగా ఒక మామూలు మనిషి లాంటి గొంతుకతో ఏదో అర్థం తెలియని భాషలో మాటలు వచ్చాయి! కవిత ఆశ్చర్యానికి అంతులేదు. ఒకటికి పదిసార్లు ఇది నిజమేనా? ఎవరైనా తనతో ఆడు కుంటున్నారా అని రకరకాలుగా పరిశీలించింది. వెంటనే ఈ విషయమై చర్చించాలని తన కొలీగ్‌తో కూడా ఓసారి మాట్లాడదాం అని పక్కకి వెళ్లింది.

కొలీగ్‌తో సహా మళ్లీ తన డెస్క్ దగ్గరికి వచ్చేసరికి మరిన్ని సందేశాలు వేచి చూస్తున్నాయి! ఇద్దరికీ ఒకింత ఆశ్చర్యం కలిగింది. ఎవరో ఆటపట్టిస్తున్నారనే అను కున్నారు. పైగా అసలు ఇవన్నీ విప్పి చూడడం సరైన పనేనా? ఏదైనా వైరస్ వంటిది అంటగట్టాలన్న కుట్రేమోనన్న అనుమానం కూడా కలిగింది. ఏం చేయాలా? అని ఆలోచిస్తూ ఉండగా ఇక ఈ సందేశాలు ఆగిపోయాయి అన్న విషయం గమనిం చారు. ఈ ఆశ్చర్యకరమైన పరిణామం గురించి టీమ్ లోని మిగతా అందరిని కూడా వెంటనే సమావేశపరిచి చాలాసేపు చర్చించారు. చివరికి మిగతా మెసేజిలు కూడా ఏమిటో చూడాలనే నిర్ణయించారు. వాటిలో కొన్ని ఆడియో ఫైళ్లు, కొన్ని మామూలు మనుషుల లాంటి రూపురేఖలే ఉన్నా, వస్త్రధారణ కొత్తగా ఉన్న ఫోటోలూ వచ్చాయి. ఆడియో ఫైళ్లలో మాటలు, పాటలలాంటివి కొన్ని ఉన్నాయి. అక్కడక్కడా ఒక పదం ఏదో తెలిసినట్లు అనిపించినా మొత్తానికి అదేం భాషో, ఎవరు పంపారో ఏమీ అర్థం కాలేదు. గ్రహాంతర వాసుల గురించి పరిశోధనలు చేస్తున్న ఇతర దేశాల ల్యాబులతో అనుసంధానమైన నెట్‌వర్క్‌లో కాసేపు ఎవరైనా ఇలాంటి సంఘటన గురించి రిపోర్టు చేశా రేమో చూసింది కవిత. ఎవరూ ఈ విషయం అప్పటి దాకా ప్రస్తావించలేదు. తమకి ఇలా మెసేజిలు వచ్చా యని, వీలైనన్ని దేశాల వారికి కుదిరేలా మరుసటి రోజు ఫలానా టైములో అందరం కలుద్దాం అంటూ మీటింగ్‌కి పిలునిచ్చి ఆ రోజుకి ఇంటికెళ్లిపోయింది కవిత.

కవిత ఇంటికెళ్లేసరికి పిల్లలిద్దరు స్కూల్ నుండి వచ్చేసి హోంవర్కులు, ఆటల్లో ఉన్నారు. పిల్లల తండ్రి కూడా ఇంటికి చేరిపోవడంతో ఇల్లంతా సందడిగా ఉది. వాళ్లతో కలిసి ఏవో అవీఇవీ పిచ్చాపాటీ ఆఫీసు కబుర్లు చెబుతోంది కానీ ఆ కొత్తగా వచ్చిన మెసేజీలు ఏమిటి? ఆ భాష ఏమిటి? మిగితా వాళ్లకి అందని సందేశం మనకెలా అందింది? అన్న ఆలోచనలే ఉన్నాయి కవిత మనసులో. అయితే, పిల్లలు ఆటల్లో కలవమని పిలవడంతో అంతా మర్చిపోయి అందులో లీనమైంది. తరువాత నెమ్మదిగా వంటపని, ఇంటి పనిలో మునిగిపోయాక ఆఫీసు విషయాలు ఆరోజుకి క్రమంగా మెదడులో నిద్రపోయాయి. రాత్రి పిల్లలు నిద్రపోయాక రోజూలాగానే కాసేపు ఆఫీసులో ఆ రోజు సాయంత్రం మిగిలిపోయిన పనిచేస్తూ ఆ సందేశాల విషయం వేరే దేశాల వాళ్లు ఏవన్నా కనుక్కున్నారేమో అని చూసింది. ఎవరికీ ఏం తెలిసినట్లు లేదింకా.

మరుసటి రోజు ఆఫీసులో ఇతర దేశాల వారితో కలిసి సమావేశం జరిగింది. ఎవరికీ వారు నిన్న వచ్చిన

సందేశాలను ఆపాటికి పరిశీలించి వాళ్ల వాళ్ల ఊహలు, సిద్ధాంతాలు ఏర్పరుచుకున్నారు. కానీ అంతా కలిసి ఇదేదో నిజంగానే అంతరిక్షంలో ఎక్కడినుంచో వచ్చినదే అని తేల్చారు. కానీ ఎక్కడ నుంచి వచ్చిందో, వాళ్లకి జవాబు ఎలా పంపాలో, ఆ భాషేమిటో ఎవరికీ అర్థం కాలేదు. చివరికి వీళ్లలో ఎవరో- ఇది మన పని కాదు, భాషావేత్తలతో చర్చించాలి అని నిర్ణయించారు. ఆరోజు సాయంత్రానికల్లా ఈ విషయం ఎలాగో బైటకి పొక్కింది. సాయంత్రం ఎప్పట్లాగే అందరికంటే ఆలస్యంగా కవిత ఇల్లు చేరేవేళకి అందరూ హాలులో టీవీలో వార్తలు చూస్తున్నారు. ఈసారి వార్త ఈ విషయం గురించే.


ఇంట్లోకి అడుగు పెడుతూనే కవిత వాళ్లాయన, "మీకు ఏలియన్స్ నుండి మెసేజ్ వచ్చిందంట కదా- అదే చెప్తున్నారు," అన్నాడు.

అప్పుడే బైటకి పొక్కి చర్చలు కూడా పెట్టేశారా? అని ఆశ్చర్యం కలిగినా- "అవును. అది అందుకున్న మనిషిని నేనే. నిన్నటి నుంచి మాకంతా ఇదొక్కటే పని," అన్నది.

"అయితే ఏలియన్స్ ఏ భాష మాట్లాడుతున్నారు?" అని కుతూహలంగా అడిగారు కవిత మామగారు.

"అది ఇంకా తెలియడం లేదండీ .." అని కవిత ఏదో చెప్పబోతూ ఉండగా,

"ఏలియన్స్ మనకి మాత్రమే సందేశం ఎందుకు పంపారు? ఏలియన్స్ తెలుగువారా? తెలుగుభాష వ్యాప్తి అంతరిక్షందాకా పాకిందా? మరి ఆ సందేశంలో ఉన్న కొత్త భాష ఏమిటి?" అంటూ ఎవరో వాయిస్ ఓవర్ కూడా మొదలవడంతో తల పట్టుకోబోతున్న కవిత మళ్లీ పిల్లలు ఆటలకి పిలవడంతో ఊపిరి పీల్చుకుంది. చివరికి ఈ ఉదంతంలో ఏం జరుగుతుంది? నిజంగానే మనం ఎవరో వేరే గ్రహం వాళ్లతో మాట్లాడబోతున్నామా? అన్న విషయంలో ఒక శాస్త్రవేత్తగానే కాక మామూలు మనిషిగా కూడా కుతూహలంగానే ఉంది కవితకి. కానీ, ఇంటిపనులు మీద పడడంతో ఆ విషయం గురించిన ఆలోచన రాత్రికి వాయిదా వేసింది. రాత్రి ఇంటిపనులన్నీ ముగిసి అందరూ నిద్రపోయాక చాలాసేపు గ్రహాంతరవాసుల కోసం సాగే అన్వేషణ గురించిన పాత పరిశోధనా పత్రాలని మళ్లీ తిరగేసింది ఏదన్నా క్లూ దొరుకుతుందే



మోనని.

మరుసటి రోజు ఆఫీసులో అంతా ఇంకా ఈ వింత భాష విషయమై తలలు పట్టుకుని ఆలోచిస్తూనే ఉన్నారు. స్థానికంగా వీళ్లకి భాషావేత్తలతో సంబంధాలు లేవు. ఇతర దేశాల్లో కొన్ని ల్యాబులకి ఉన్నాయి. కానీ వాళ్లు కూడా ఈ విషయమై ఇప్పటిదాకా కొత్తగా ఏమీ తెలుసుకోలేకపోయారు. అయినా ప్రపంచంలో దాదాపు 7000 భాషలు ఉన్నాయి. వీటిలో ఓ నలభై శాతం భాషలు అంతరించిపోతున్నాయి అంటారు. ఇన్ని భాషల్లో భాషావేత్తలకి మాత్రం ఎన్నింటి గురించి తెలుసనీ? పైగా అసలు ఆ సందేశాలు మానవ భాషల్లో ఉన్నాయని నిర్ధారణగా తెలుసా?? కానీ ఆ వచ్చిన బొమ్మలలో వాళ్లు మన మాదిరే ఉన్నారు కదా భాష కూడా భూమ్మీద ఉండేదే ఏమో? ఒకవేళ ఏదో అంతరించిపోయిన భాష అయితే? ఇలా ఒకటే చర్చించు కున్నారు రోజంతా. చివరకి వచ్చిన ఆడియో నుండి పాటలాగ ఉండేది ఏదన్నా తీసుకుని అంత ర్జాతీయంగా టీవీలలో వినిపించాలి అని ఎవరో ఒక ఐడియా ఇచ్చారు.

సాయంత్రం కవిత ఇల్లు చేరేసరికి అదే వస్తోంది టీవీలో. "ఈ ట్యూను అదీ మన వాళ్ల లాగానే లేవూ? కానీ ఏదో అక్కడక్కడా ఒకటీ అరా పదాలు విన్నట్లు, తెలిసినట్లు అనిపిస్తున్నాయి తప్ప ఏం అర్థం కావ ట్లేదు"- అత్తమామలు చర్చించుకుంటున్నారు.

"కూల్ సాంగ్ నాన్నా. ఎవరికీ తెలియని కొత్త పాట. నేను నేర్చుకుని స్కూల్లో కాంపిటీషన్‌లో పాడతా," అని కొడుకు తండ్రితో చెబుతున్నాడు. పాప అప్పటికే ఒక వాక్యం గుర్తు పెట్టేసుకుని మళ్లీ మళ్లీ పాడి వినిపిస్తోంది. 'ఓరినీ, మేము అక్కడ జుట్టు పీక్కుంటూ ఉంటే వీళ్లకంతా ఇదేదో కాలక్షేపంలా ఉందే,' అనుకుంది కవిత. రాత్రి అసలు ఒక్క ముక్క కూడా తెలియని కొత్త భాషని భాషా శాస్త్రవేత్తలు ఎలా అధ్యయనం చేస్తారన్న విషయం మీద చాలాసేపు చదివి, స్థానికంగా అలాంటి పరిశోధనలు చేసే వాళ్లె వరన్నా ఉన్నారేమో తెలుసుకోవాలి అనుకుంటూ నిద్రపోయింది.

పొద్దున ఆఫీసుకి వచ్చి చూసేసరికి కవిత వాళ్ల టీమ్‌కి ఎవరెవరో, ఎక్కడెక్కడినుంచో ఇది మా భాషంటే మా భాషని సందేశాలు పంపిస్తున్నారు. పత్రికల వాళ్లకి కూడా ఇలాగే కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్న సందేశాలతో పిచ్చెక్కేస్తోంది అని వర్తమానం అందింది. మిగితా దేశాలలో కూడా ఇదే అనుభవం ఎదురైంది అందరికీ. ఈ ఐడియా ఇలా బెడిసికొట్టిందే అని వీళ్లంతా అనుకుంటూ ఉండగా పక్క రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక మెసేజి వచ్చింది. ఈ పాటలో వాడిన పదాలు తాము అధ్యయనం చేస్తున్న, ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ఒక ఆదివాసీ జాతి వారి భాషలా ఉందని ఆ రాష్ట్ర విశ్వవిద్యా లయంలో ఒక భాషాశాస్త్ర ఆచార్యులు చెప్పారన్నది సారాంశం. కవిత టీమంతా నమ్మలేనట్లు ఆశ్చర్యంతో ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. సరే, ప్రొఫెసర్ కనుక మిగితా కాలర్స్‌లాగా కొట్టిపడేయలేము, అను కుని వెంటనే ఆ ప్రొఫెసర్‌ని సంప్రదించారు.

ప్రొఫెసర్‌తో రోజంతా సంప్రదింపులు అయ్యాక, మిగితా ఆడియో ఫైళ్లన్నీ వినిపించాక ఆమె ఖచ్చితంగా ఇది 'వరసో' అన్న ద్రవిడ భాష అనీ బలంగా చెప్పింది. "నాకు ఈ భాష గురించి ఇదంతా పూర్తిగా అర్థమ య్యేంత పరిజ్ఞానం లేదు. భాషని అధ్యయనం చేయడం, భాషని అర్థం చేసుకోని అందులో మాట్లా డ్డం వేరు వేరు," అంటూనే తనకి ఉన్న పూర్వ పరిచయంతో ఆ జాతివారిని కొంతమందిని కలిసి ఈ విషయం గురించి మరింత లోతుగా పరిశీలించడానికి సహకరిస్తానని ముందుకొచ్చింది. దీనితో ఇంకా వంద శాతం నమ్మకం కుదరకపోయినా కవిత వాళ్లు ఇతర దేశాల పరిశోధకులకి కూడా ఈ విషయం చేరవేసి మరుసటి రోజు మీటింగ్‌కి పిలిచారు.

వాళ్ల చర్చలలో వాళ్లు ఉండగానే మీడియాలోకి పూర్తిగా కాకపోయినా కొన్ని వివరాలు వచ్చాయి. 'అంతరిక్షుల భాష మన ఆదివాసీల భాష' అన్న వాక్యం ఆ రోజంతా తాటికాయంత అక్షరాలతో మధ్య మధ్యలో స్క్రోల్ అయింది. దీనితో సామాన్య ప్రజల ఇళ్లలో కూడా ఈ విషయమై ఆశ్చర్యంతో కూడిన

చర్చలు మొదలైనాయి. 'ఆదివాసీలంటే వాళ్లు తెలుగు మాట్లాడరా?' మొదలుకుని 'అంతరిక్షం నుంచి వచ్చిన వాళ్లు అభివృద్ధికి దూరంగా ఉండే ఆదివాసీల భాష మాట్లాడ్డం ఏమిటి? ఇదేదో తేడాగా ఉంది'దాకా రక రకాల అభిప్రాయాలు సోషల్ మీడియా చర్చల్లో కనబడ్డాయి. వరసో వారి నివాస ప్రాంతాల వైపు కూడా కుతూహలంగల జనసమ్మర్దం విపరీతంగా పెరిగిపోవ డంతో భద్రతాదళాలు రంగంలోకి దిగాల్సి వచ్చింది.

ప్రొఫెసర్ సహాయంతో కవిత వాళ్లు కొందరు వరసో పెద్దవాళ్లతో ఆ రోజంతా సమావేశమయ్యాక తెలిసింది ఏమిటంటే- ఈ గ్రహాంతరవాసులు వరసో భాష మాట్లాడేవారే. తమ మూలాలు వెదుక్కుంటూ భూమి మీద ఈ ప్రాంతాలలో తమ పూర్వీకుల వారసులు ఎక్కడో ఉన్నారన్న విషయం తమ పరిశో ధనల్లో కనిపెట్టారు. అందుకని, వాళ్లు సరిగ్గా లొకేషన్ ఎక్కడో ఇంకా తెలుసుకోలేక, వాళ్లని ఎలా సంప్ర దించాలో అర్థంకాక, ఇలా దగ్గర్లోని ఒక గ్రహాంతర వాసుల గురించి పరిశోధన చేసే సంస్థకి సందేశాలు పంపారు అన్నమాట. తమ సంప్రదాయ గీతాలను, మాటలనీ సందేశాలుగా పంపారు. రూపురేఖలని, సంప్రదాయాలని ప్రతిబింబించే ఫొటోలు పంపారు. తమ వాళ్లు కనిపిస్తే వారితో సంబంధ బాంధవ్యాలు ఏర్పర్చుకుని, వీలైతే తమతో తీసుకుపోవాలన్నది వాళ్ల ప్రతిపాదన!

*

సాయంత్రం కవిత ఇంటికొచ్చేసరికి టీవీ చానెళ్లు హోరెత్తిస్తున్నాయి వరసో భాష, సంస్కృతి, పరిరక్షణ అంటూ. వరసోభాషని అధికారికంగా గుర్తిం చాలి, అది అంతరిక్షంలో మాట్లాడే భాష అని ఒక చర్చ జరుగుతోంది. ఒకాయన అయితే మనం ఇంగ్లీషుని దత్తభాషగా స్వీకరించినట్లే వరసోని కూడా స్వీకరించి అందరం ఆ భాష నేర్చుకోవాలి, ప్రభుత్వ ఉద్యోగాల్లో తప్పనిసరి చేయాలి అని ఏంటేంటో మాట్లాడు తున్నాడు. రిమోట్ చేతులు మారుతూ చానెళ్లు మారుస్తూ ఉండగా మరొక ఛానెల్‌లో ఉన్నట్లుండి ఫ్లాష్ ఫ్లాష్ వరసో మాతృభాషగా మాట్లాడే వారితో సంభాషణ అంటూ ఒక మెసేజి స్క్రోల్ అయింది.

ఆ ఛానెల్‌కి పోతే తెలుగు తెలిసిన ఒక వరసో యువకుడు విలేఖరితో మాట్లాడుతున్నాడు:

విలేఖరి: "ఏలియన్స్ మీ భాషవారని తెలిశాక మీకేమనిపించింది?"


వరసో యువకుడు: "మా ఊళ్లో ఒక పెద్ద తాత ఉన్నాడు. అందరికంటే పెద్దవాడు. ఆయనకి మా సంప్రదాయ పాటలు, నృత్యాలు, సంప్రదాయాల గురించి చాలా అవగాహన ఉంది."

వి: "బాబూ, నీకు నా ప్రశ్న అర్థం కాలేదు అను కుంటాను," అని విసుగు ప్రదర్శించాడు.

వ.యు: "నన్ను చెప్పనివ్వండి సార్. ప్రశ్న అర్థమైంది. జవాబే పెద్ద కథ."

వి: "ఓహో... సరే, కానివ్వు"

వ.యు: "మా పాటలలో ఒక పాటలో అంత రిక్షానికి ప్రయాణమైన పూర్వీకుల కథ ఉ



ంది. అయితే, మాది మౌఖిక సంప్రదాయం, మేము తారీఖులూ అవీ రాసి పెట్టలేదు కనుక ఈ పాట ఎప్పటిదో తెలియదు.''

వి: ''ఏంటీ? మనిషి అంతరిక్షానికి, అదీ ఎప్పుడో పోవడమా? అదీ భూమ్మీద ఇంతమంది ఉండగా, సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశాలు ఎన్నో ఉండగా, వరసోవారా?''

వ.యు: ''అవును. అలాగే వాళ్లు పంపిన సందేశాలలో ఉన్న పాటలు అన్నీ మేము ఇప్పటికీ ఇక్కడ పాడుకుంటున్న పాటలే.''

ఈ చిన్న సంభాషణ ప్రపంచవ్యాప్తంగా బోలెడు చర్చలని లేవదీసింది. ఇది నిజమా? ఇదెలా సాధ్యం? అన్న విషయం సామాన్యులు మొదలుకుని శాస్త్రవేత్తల దాకా ఎవరి స్థాయిల్లో వారు వాదించుకున్నారు. 'అడవుల్లో ఎక్కడో ఉండేవాళ్లు- వీళ్ల భాష అంతరిక్షం లోంచి వచ్చిన వాళ్లకెలా అబ్బింది? అసలు ఇన్నాళ్లలో అమెరికా, రష్యాలకే సాధ్యం కానిది వీళ్ల పూర్వీకులు అంతరిక్షంలోకి వెళ్లడం ఏంటీ? అక్కడ సెటిల్ అవడం ఏంటి?' అని కొందరు, ''అయినా మన ఊరికి మెసేజి పెట్టినవాళ్లు మన భాష మాట్లాడొచ్చుగా? ఏం పోయింది?' అని కొందరూ, 'దేవుడు మనల్ని మోసం చేసేసాడు' అని కొందరూ, 'ఇదంతా చైనా/అమెరికా/ రష్యావాళ్ల కుట్ర' (ఎవరికి తోచిన దేశాన్ని వాళ్లు పెట్టుకున్నారు) అని కొందరూ, 'ఇదే కలియుగాంతం' అని కొందరూ, ఇలా ఎవరికి తెలిసిన పద్ధతిలో వాళ్లు ఏడ్చారు. అయితే, నిజాలు కూడా ఎదురుగ్గా నాట్యం చేస్తూ ఉండడంతో చివరికి ఈ గ్రహాంతర వాసుల భాష వరసోనే అని తీర్మానించారు పెద్ద తలకాయలంతా. దీనితో చివరికి అందరూ ఈ విషయాన్ని అంగీకరించక తప్పలేదు.

*

ఇవిలా సాగుతూ ఉండగా కవిత వాళ్లు, ఇతర అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో కలిసి ఈ సందేశాలు పంపినవారిని తిరిగి సంప్రదించడం ఎలాగో పరిశోధిస్తున్నారు. ఈ ప్రయత్నాలు దాదాపు వారంపాటు ముమ్మరంగా సాగాయి. చివరకి అవతలి నుండి సమాధానం వచ్చింది. వీళ్లతో పనిచేస్తున్న వరసోల మాటల్లో సారాంశం ఏమిటంటే వారు తమ గ్రహం నుండి భూమిని చేరుకునేందుకు నాలుగు నెలలదాకా పెట్టొచ్చని, భూమి కాలంలో ఇంకో రెండు రోజుల్లో బయలుదేరతామని, ఫలానా తేదీకి వరసోల నివాస ప్రాంతాలలో ఒకటైన ఫలానా పల్లెలో దిగుతామని సందేశం పంపారట.

నాలుగు నెలలు... సామాన్యుడి నుండి సామ్రాట్టుల వరకూ అందరికీ ఎలాగైనా వరసోల భాష, సంస్కృతి, సాంప్రదాయాలని వంటబట్టించుకుని వచ్చినవారిని ఆకట్టుకుని వాళ్లతో వెళ్లిపోయి అంతరిక్షంలో తెలుగుకాలనీ పెట్టాలన్న బలమైన కోరిక బయలుదేరింది. దానితో శరవేగంతో వరసో భాష క్రాష్ కోర్సులు, వరసో సాహిత్య పరిశోధనలు, వారి పాటల, కథల రికార్డింగులు, అనేక భాషల్లోకి అనువాదాలు, అన్నీ మొదలుపెట్టేసుకున్నారు ఎవరికీ డబ్బుంటే వాళ్లు. వరస భాష కోచింగ్ సెంటర్లు పుట్టుకొచాయి.

అసలు ఇంతకీ ఇవన్నీ ఎలా పెడుతున్నారు? వీళ్లకి ఆ భాష, సంస్కృతి గురించి ఎలా తెలుసు? వీళ్లకి సహకరిస్తున్న వరసోలు ఎవరు? అన్నది మాత్రం అందరికీ అంతుచిక్కని ప్రశ్నగా ఉండిపోయింది. ఎవరో జర్నలిస్టు చేసిన పరిశోధన మేరకు తెలిసింది ఏమిటంటే అన్నిచోట్లాలాగానే ఇక్కడ కూడా ఫేక్ వరసోలు పుట్టుకొచ్చారని, అసలు వరసో సమాజంలో ఇలాగ ప్రతిదానికి అతిచేసి ఆవేశపడ్డం అన్నది లేదనీ తెలిసింది. అలాగే, వరసో సమూహాల తరపున వాళ్ల పెద్దలు కూడా టీవీల్లో కనబడి, 'మేమిలాంటివి చెయ్యము, మా పూర్వీకుల వారసులని కలిసేందుకు ఎదురుచూస్తున్నాము, అంతే,' అని తేల్చారు. అలాగే, ప్రభుత్వం వారి ల్యాబుకి వెళ్లిన వారిని వదిలేస్తే, తామే సంస్థ నిర్వహిస్తున్న వరసో కోర్సులు, పరిశోధనలకీ మాకూ సంబంధం లేదని ఖచ్చితంగా చెప్పేశారు. ఈ వైఖరి చాలామందికి కోపం తెప్పించినా ప్రస్తుతం వరసోలు అడ్డం తిరిగారంటే అంతరిక్షానికి వెళ్లే అవకాశం పోతుందని మర్యాదగా వాళ్ల మనోభావాలు గౌర

వించి, పక్కకొచ్చి ఇవన్నీ యధావిధిగా కొనసాగించారు.

ఇక కొత్తగా వరసో దేవుళ్లకి మామూలు నగర కూటముల్లో కొత్త గుళ్లు వెలిశాయి. కొత్తా దేవుడండీ అంటూ అంతా తండోపతండాలుగా గుళ్లకి వెళ్లడం మొదలుపెట్టారు. అసలు నిజానికి హిందూదేవుళ్లు కొందరు వరసోవారి దేవుళ్లేనని స్థలపురాణాలు చెబుతున్నాయనీ, వరసోలు ఆది హిందువులంటూ ఒక ప్రచారం మొదలైంది. దీనితో వరసో సంప్రదాయాల పట్ల ఆసక్తి కూడా పెరిగిపోయింది. మనమందరం వరసోల తప్పిపోయిన వారసులమే. కనుక అంత రిక్షానికి ఎవరైనా వెళ్లొచ్చు అంటూ ఆవేశపడిపోయారు చాలామంది. 'ఆ ఆదివాసులంటే అమాయకులు. ఏదో ఒకటి మాట్లాడుకుని మనమే పోదాము అసలు అంతరిక్షానికి,' అని కూడా ప్లాను వేశారు మరికొందరు.

వరసోవారు ఉండే ప్రాంతాలలో గతంలో అంతా ఆదివాసీ హక్కుల పోరాటాలని అణిచివేసిన ప్రభుత్వాలు కూడా అధికారికంగా వరసోభాష అభివృద్ధి కోసం, ఆ ప్రజల బాగోగులు చూడ్డం కోసం ప్రత్యేక కమిషన్లు పెట్టి హడావుడి చేశారు. అసలు ఒక రాష్ట్ర ప్రభుత్వం రెండడుగులు ముందుకు పోయి హుటాహుటిన వరసోభాషని అధికార భాషల్లో చేరుస్తూ ఓ తీర్మానం కూడా ప్రవేశపెట్టింది. వరసోల మనోభావాలని గౌరవించాలని పిలుపునిస్తూ వారి ప్రాంతాలలో జరుగుతున్న డ్యాము నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు అన్నీ ఆపేసారు. ఎందుకు? అని ఎవరన్నా ఎదురు ప్రశ్నిస్తే మీరు దేశ/రాష్ట్ర ద్రోహులు. మన కీర్తి అంతరిక్షానికి పోతూంటే అభివృద్ధి మంత్రం చెప్పి మాయ చేస్తున్నారని వాళ్ల నోళ్లు మూసేశారు. ఎవరైనా ఈ వరసో పిచ్చి అతిగా ఉందని విమర్శించినా, ఇది వాళ్ల సంస్కృతిని మనం కబ్జా చేయడమే అని నొక్కి చెప్పినా- వాళ్లని ఎక్కడబడితే అక్కడ నిలదీసి మీరు జాతి విద్రోహశక్తులని కడిగేసి చివరికి వాళ్లు తప్పైపోయింది అనేదాకా వదలని గుంపులన్నీ ఎక్కడెక్కడి నుంచో పుట్టుకొచ్చాయి.

ఇంతా చేసి వరసోవాళ్లు వాళ్లపాటికి వాళ్లున్నారు ఎప్పట్లాగే. కానీ, కొత్తవారు ఎవరన్నా ఆ క్షణంలో భూమ్మీద కొచ్చి ఈ తతంగం అంతా చూసారంటే మాత్రం అసలు వరసోజాతి ప్రపంచం మొత్తం మీద అన్నిటికంటే గొప్ప జాతి - అంతా వాళ్లలా ఉండాలని చూస్తూంటే వాళ్లు మాత్రం ఏమీ పట్టనట్లు అలా మామూలుగా బతుకుతున్నారు అని ఆశ్చర్య పోతారేమో.

బయటి ప్రపంచం ఇలా ఉండగా, కవిత వాళ్ల ల్యాబులో ఊపిరి సలపనంత పని ఈ నాలుగు నెలల్లోనూ. ఎప్పటికప్పుడు ఆ గ్రహాంతర వరసోలతో సంభాషించడానికి ప్రయత్నించడం, వీళ్లతో కలిసి ల్యాబులో పనిచేస్తున్న వరసోలతో మాట్లాడి వాళ్లేమంటున్నారో కనుక్కోవడం, మళ్లీ సైంటిస్టులూ అధికారులూ చేరి రోజూ దీన్ని గురించి చర్చించడం- ఇలా పగలూ రాత్రీ ఇదే పని. కవితకి కూడా తన సొంత రిసెర్చి చేసుకోడానిక్కూడా తీరికలేదు. పైగా అసలు మొదట ఈ సంభాషణని డీకోడ్ చేసిన వ్యక్తిగా మీడియా సెన్సేషన్ కూడా అయిపోయిందాయె. కవిత పిల్లల స్కూళ్లలో కూడా 'వీళ్లమ్మ ఫేమస్' అనివాళ్లు ఫేమస్ అయిపోయారు. ఇక కవిత రోజూ సాయంత్రం ఇంటిపనులయ్యాక వరసో అధ్యయనంలో పడింది. ఆ ప్రభావం ఇంటిల్లిపాది మీదా పడి, మీడియాలో కూడా వరసో భాష, సంస్కృతి ప్రత్యేకతల గురించి చర్చలు హోరెత్తడంతో రోజూ ఇంట్లో వరసో ట్రివియా చర్చలు మొదలయ్యాయి.

మొత్తానికి వాళ్ల ఆగమనం దగ్గర పడేకొద్దీ ఆ స్వాగత సమ్మానాల కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు మొదలైనాయి. వరసోవారి ఆటపాటలు కూడా వాళ్ల వెంటబడి ఎంతో కొంత నేర్చుకుని ప్రదర్శించి గ్రహాంతర వాసులని ఆకట్టుకుని వాళ్లతో పోవాలన్న పిచ్చి కోరికతో కూడా కొందరు ఈ స్వాగత సభకి సిద్ధమయ్యారు. మరీ అంతరిక్షానికి వెళ్లిపోవాలని కాకపోయినా పరిశోధనాసక్తి వాళ్ల దేశవిదేశాల శాస్త్రవేత్తలు కూడా వచ్చారు అక్కడికి. మొత్తానికి వాళ్లు రానే వచ్చారు ఒక అంతరిక్ష నౌకలో. పూర్ణకుంభంతో ఎదురెళ్లి, రాజమర్యాదలతో మా భూమికి రమ్మని బొట్టు పెట్టి ఆహ్వానించారు ఆ పల్లె ఉన్న రాష్ట్ర


ప్రభుత్వంవారు. మామూలుగా ఇట్లాంటి సభలు జరిగితే స్థానిక ఆదివాసీలతో ప్రదర్శనలిప్పిస్తారు. ఈసారి వారి ఆనందం కోసం ఇతరులే తాము గత కొన్ని నెలల్లో నేర్చుకున్న వరసో సంప్రదాయ పాటలు, నృత్యంతో అలరించడానికి ప్రయత్నించారు. అతిథుల మొహంలో, ఆహుతులైన వరసోలలో కనబడ్డ హావ భావాలు హాస్యమా, జాలా, ఆశ్చర్యమా, అసహ్యమా ఏమిటన్నది ఎవరికీ అర్థం కాలేదు. వాళ్లలో వాళ్లు ఏం మాట్లాడుకుంటున్నారో కూడా నాలుగు నెలలుగా ఆ భాషలో పాండిత్యం సంపాదించిన అధికారులెవరికీ అర్థం కాలేదు.

వేడుకలు అన్నీ ముగిశాక అంతరిక్షులు ప్రభుత్వం వారి స్టార్ ట్రీట్‌మెంట్ వద్దని తాము తమ వాళ్లతోనే ఉంటామని పల్లెలోనే ఉండిపోయారు. సరే, అక్కడ తమ వసతి కష్టమనుకుని పక్కనే ఉన్న టవునులో మకాం పెట్టారు అధికారులూ, విలేఖరులూ అంతా. కానీ, రాత్రి వీళ్లేం మాట్లాడుకుంటారో? వాళ్లలో వాళ్లు ఏం గూడుపుటానీ చేస్తున్నారో? అన్న కుతూహలం ఒకటి ఉంది అందరికీ! ఇలా ఓ నాలుగురోజులు గడిచాయి. అక్కడేం జరుగుతోందో వాళ్లేం మాట్లాడుకుంటున్నారో వరసో కోచింగ్ సెంటర్లో గోల్డు మెడలిస్టులకి కూడా అర్థం కాలేదు. తెలుగు తెలిసిన వరసోలు రోజూ ఒక సారాంశం చెబుతూనే ఉన్నారు కానీ అసలు వాళ్లు మొత్తం విషయం చెబుతున్నారో లేదో ఎవరికి తెలుసు? అందరూ సామాన్లు సర్దుకోడం, వాళ్లలో వాళ్లు ఫోన్లు మాట్లాడుకోడం లాంటివి మాత్రం కనబడ్డాయి.

నాలుగో రోజంతా పెద్ద పట్టున వర్షం పడింది. వరసోల ఊళ్లకి వెళ్లే రోడ్లు అన్నీ అంత గొప్ప స్థితిలో లేనందువల్ల ఆరోజు ప్రయాణం అన్నదే ప్రమాదంగా మారింది. దానితో ఒకరోజుకి ఎవరూ అటువైపుకి పోలేదు. ఐదోరోజు పొద్దున్నొచ్చి చూస్తే మొత్తం పల్లె ఖాళీ. ఇదొక్కటే కాదు- ఆ ప్రాంతాలలో ఉన్న ఇతర వరసో పల్లెలు కూడా రాత్రికి రాత్రి ఖాళీ అయిపోయాయట! అదెలా? మనమంతా ఇక్కడే చుట్టుపక్కలే ఉన్నాము కదా మనకి తెలీకుండా ఎలా మాయమవుతారు? అసలేం జరుగుతోంది? అనుకుంటూ ఉండగా కవిత వాళ్లకి మళ్లీ ఒక మెసేజి వచ్చింది. ఈసారది తెలుగులో ఉంది! మరి ఇక్కడినుంచి తెలుగు వచ్చిన వరసోలు వెళ్లారు కదా అక్కడికి!

"మాతో టచ్‌లో ఉన్న మా వాళ్లు వాళ్లని అందరినీ మాకు అందుబాటులో ఉన్న సాంకేతికతతో మేము తీసుకుపోయాము. మేము వచ్చిన పని అయిపోయింది ఇక మాకు మీతో పనిలేదు. మీ ఆదరాభిమానాలకి కృతజ్ఞతలు," అన్నది సారాంశం.

"అలా ఎలా చెప్పాపెట్టకుండా వెళ్లిపోతారు?" అని తిరిగి మెసేజి పంపితే సమాధానంలేదు. ప్రభుత్వాలు, ప్రజలు, అంతా పిచ్చెక్కినట్లు అయిపోయారు. ముఖ్యంగా అభినవ వరసోలుగా మారిపోయిన వారు, వరసోల భాష, సంస్కృతి అడ్డం పెట్టి వ్యాపారాలు మొదలుపెట్టి నింగికి నిచ్చెనేసిన వారి సంగతి అయితే చెప్పక్కర్లేదు! అమాయకులు, మోసం చేసి మనమూ పోదాం అనుకుంటే మనకే టోకరా ఇచ్చేసి పోయారు అని ఏడవని వారు లేరు అంటే అతిశయోక్తి కాదు! కవిత వాళ్లు, ఇతర దేశాల శాస్త్రవేత్తలు విశ్వప్రయత్నం చేశారు మళ్లీ సందేశాలు పంపడానికి. ఒక్కదానికీ స్పందన రాలేదు. వచ్చీరాని వరసో పాండిత్యం, పూజలకు నోచుకుని కొత్త దేవుళ్లూ, షాపింగ్ సెంటర్లగానో, హోటెళ్లగానో, మరింకేగానో మారిపోయిన వరసోకోచింగ్ సెంటర్లు, ఎవరికీ అక్కర్లేని పరిశోధనలూ- ఇవీ మిగిలాయి చివరికి! ❁





శ్రీ అట్లూరి & జలపతి

# నీకు ముప్పై నాకు అరవై!

**60** దాటినా ఇంకా ఉత్సాహం తగ్గని కథానాయకులు తెలుగు చిత్రసీమలోనే ఎక్కువ. తమిళనాట రజినీకాంత్, కమల్‌హాసన్ వంటి ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు. మలబార్ తీరంలో మోహన్‌లాల్, మమ్ముట్టి కనిపిస్తారు. అదే తెలుగులో చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, రాజశేఖర్... ఇలా సీనియర్ హీరోల జాబితా కొంచెం పెద్దదే. రిటైర్ కావాల్సిన వయసులోనూ మన సీనియర్ హీరోలు భారీ విజయాలు నమోదు చేస్తున్నారు. సైరా (చిరంజీవి), *అఖండ* (బాలకృష్ణ), *ఎఫ్3* (వెంకటేష్), *బంగార్రాజు* (నాగార్జున) సినిమాల వసూళ్లే చెప్తున్నాయి ఈ సీనియర్ హీరోలు ఇప్పటికీ




ఫామ్‌లోనే ఉన్నారని. దాంతో, మరింత ఉత్తేజంతో మరిన్ని కొత్త సినిమాలు ఒప్పుకున్నారు ఈ కథానాయకులు.

సీనియర్ హీరోలు ఎక్కువ సినిమాలు చెయ్యడం అటు నిర్మాతలకు, ఇటు అభిమానులకు ఆనందమే. కానీ, ఒక సమస్య కూడా ఉంది. వీళ్లు చేసే సినిమాలకు హీరోయిన్ల కొరత ఉంది. చిరంజీవి వయసు 66 ఏళ్లు. వెంకటేష్, నాగార్జున, బాలకృష్ణ, రాజశేఖర్‌లు 60-62 మధ్య ఉన్నారు. 60 ఏళ్ల వీరి సరసన మరీ 20 ఏళ్ల భామలను తీసుకోలేరు దర్శక, నిర్మాతలు. కనీసంగా 35 ఏళ్లు ఉన్న హీరోయిన్లు కావాలి. దానికితోడు, 30 దాటినా ఆ భామలు మంచి శరీర సౌష్టవంతో ఉండాలి. ఎంతో కొంత ఇంకా పాపులారిటీ కలిగి ఉండాలి. ఇన్ని పరిమితుల కారణంగా మన సీనియర్ కథానాయకులకు సరిజోడుని వెతకడం పెద్ద కష్టంగా మారింది.

కొన్నాళ్లు శ్రియ ఈ సీనియర్ హీరోల సరసన ఎక్కువ సినిమాలు చేసింది. కానీ ఆమె ఇప్పుడు క్రేజ్ కోల్పోయింది. ఆ తర్వాత నయనతార మొదటి ప్రాధాన్యం అయింది. కానీ, ఆమె ఇప్పుడు తమిళంలో రజినీకాంత్ సరసన తప్ప ఇతర సీనియర్ హీరోల సరసన నటించేందుకు ఆసక్తి చూపడం లేదు. తెలుగులో ఆమె ఇప్పటికే చిరంజీవి సరసన సైరాలో, బాలయ్యతో రెండు చిత్రాలు, వెంకటేష్, నాగార్జున

లతో కూడా సినిమాలు చేశారు. పైగా ఆమెకి మూడు కోట్లుపైనే పారితోషకం ఇవ్వాలి. అందుకే, ఇప్పుడు నయనతార కూడా ప్రథమ ప్రాధాన్యం కావడం లేదు.

నయనతార తర్వాత ఈ కథానాయకులకు సరైన జోడి కాజల్ అగర్వాల్‌గా భావించింది చిత్రసీమ. మెగాస్టార్‌తో రెండు సినిమాలు (*ఖైదీ నంబర్ 150*, ఆచార్య), నాగార్జునతో ఒక మూవీ (ది ఘోస్ట్ అనే చిత్రం అంగీకరించిన కాజల్ ఆ తర్వాత తప్పుకొంది) చేసిన కాజల్ మరిన్ని సినిమాలు ఒప్పుకునే క్రమంలో పెళ్లి జరిగింది. ఇప్పుడు తల్లి కాబోతోంది. దాంతో సినిమాలకు కామా పడింది.

ఇక ఇప్పుడు శృతిహాసన్, తమన్నా, ప్రగ్యా జైస్వాల్ వంటి 30 ప్లస్ హీరోయిన్ల వైపు చూపు పడింది.

### శృతిహాసన్

కమల్‌హాసన్ కూతురు శృతిహాసన్ కిప్పుడు 35 ఏళ్లు. ఆమె ఇప్పటికే 50 ఏళ్ల రవితేజతో క్రాక్‌లో నటించింది. ఆ సినిమా విజయంతో ప్రభాస్ సరసన సలార్ వంటి భారీ చిత్రాన్ని దక్కించుకొంది. కానీ, ఆమె నేటి తరం పెద్ద హీరోలతోనే కాకుండా గత తరం పెద్ద హీరోలతో కూడా నటించేందుకు సిద్ధమైంది. బాలకృష్ణ సరసన ఒక కొత్త సినిమా ఒప్పుకొంది. గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ మొదలైంది. 61 ఏళ్ల బాలయ్య సరసన 35 ఏళ్ల ఈ సుందరి నటించదానికి కారణం దర్శకుడు గోపీచంద్‌తో ఉన్న స్నేహమే. గతంలో ఆమె మేనత్త సుహాసిని బాలయ్య సరసన హీరోయిన్‌గా నటించారు. ఇప్పుడు శృతి ఆయనకీ జోడిగా మారడం ఒక గమ్మత్తు.

కమల్‌హాసన్‌తో ఎన్నో ఏళ్లుగా స్నేహం ఉన్న మెగాస్టార్ చిరంజీవి సైతం కమల్ కూతురితో వెండితెరపై స్టెప్పులు వేసేందుకు ఒప్పుకోవడం విచిత్రమే. 66 ఏళ్ల చిరంజీవి, 35 ఏళ్ల శృతి జంటగా నటిస్తున్నారు ఒక కొత్త చిత్రంలో. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రానికి బాబీ దర్శకుడు. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.



ఈ రెండు విడుదలయ్యాక, ఆమె నాగార్జున, వెంకటేష్ సరసన నటించొచ్చు. సీనియర్ హీరోలలో నాగార్జున ఇంకా యంగ్‌గా కనిపిస్తారు. అలాంటి నాగ్‌కి కూడా హీరోయిన్లు దొరకడం కష్టంగా ఉంది. రీసెంట్‌గా *బంగార్రాజు*లో రమ్యకృష్ణతో కలిసి నటించారు. తాజాగా ది ఘోస్ట్ అనే సినిమాలో సోనాల్‌తో జతకట్టారు. త్వరలోనే శృతితో యుగళగీతాలు పాడొచ్చు.

### తమన్నా

తమన్నా సీనియర్ హీరోయిన్ల జాబితాలో ఇప్పటికే కలిసిపోయింది. శృతిహాసన్‌తో పోల్చితే ఆమె మూడేళ్లు చిన్నది. కానీ హీరోయిన్‌గా ఆమె ఇప్పటికే 16 ఏళ్ల కెరియర్ పూర్తి చేసుకొంది. సీనియర్ హీరోల్లో ఒకరైన వెంకటేష్ సరసన *ఎఫ్ 2*లో నటించింది ఈ మిల్క్ బ్యూటీ. తాజాగా ఆ మూవీ సీక్వెల్ *ఎఫ్ 3*లో కూడా నటిస్తోంది. ఇక చిరంజీవి సరసన సైరాలో కనిపించింది. తాజాగా మెగాస్టార్‌తోనే *భోళాశంకర్*లో ఆమె రొమాన్స్ చేస్తోంది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతోంది.

తమన్న, నాగార్జున కాంబినేషన్‌లో ఊపిరి అనే సినిమా వచ్చింది. కానీ, అందులో వారు జంటగా నటించలేదు. త్వరలోనే నాగార్జునకి జోడిగా, బాలయ్య హీరోయిన్‌గా కూడా తమన్న కనిపించొచ్చు.

ఆమె వయస్సు ఇప్పుడు 32. ఈ హీరోలందరూ 60 ప్లస్. 30 ఏళ్ల గ్యాప్ ఉంది.



## ప్రగ్యా జైస్వాల్

అఖండ సినిమాలో 'జై బాలయ్య' అంటూ ఆడిపాడి ఆకట్టుకొంది ప్రగ్యా. ఈ అమ్మడు ఇప్పటికే ఇండస్ట్రీలో 12 ఏళ్లుగా ఉంటోంది. ఇన్నాళ్లకు ఆమెకి మంచి గుర్తింపు దక్కింది సీనియర్ హీరో బాలయ్య పుణ్యమాని. ఆమె వయసు 31.

ఇప్పుడున్న హీరోయిన్లలో సీనియర్ హీరోల సరసన మెప్పించగలిగే భామ. ది ఘోస్ట్ సినిమాలో నాగార్జున సరసన ప్రగ్యాని అనుకున్నారు. కానీ, ఎందుకో సెట్ కాలేదు. చిరంజీవి - దర్శకుడు వెంకీ కుడుముల కొత్త సినిమాలో ఈ భామ నటించనుంది.

## రకుల్‌ప్రీత్ సింగ్, త్రిష

60+ హీరోలకు వయసుపరంగా సరిజోడుగా అనిపించుకునే హీరోయిన్లలో రకుల్, త్రిష కూడా ఉన్నారు. త్రిషకిప్పుడు 38 ఏళ్లు. ఆమె బాలయ్య, చిరంజీవి, నాగార్జున, వెంకటేష్‌లతో కలిసి నటించారు. కెరీర్ ప్రారంభంలోనే ఆమె ఈ నలుగురు సీనియర్ హీరోలతో జతకట్టారు. కానీ నిజానికి ఆమె ఇప్పుడే వారికి సరిజోడు అనిపించుకోగలదు. నిజానికి ఆచార్య సినిమాలో మొదట త్రిషనే తీసుకున్నారు. కానీ, ఏవో విభేదాల వల్ల ఆమె తప్పుకొంది. దాంతో, ఆమె స్థానంలో కాజల్ అగర్వాల్ చేసింది.

మరోవైపు, రకుల్‌ప్రీత్ సింగ్ కూడా 30 ఏళ్లు దాటిన అమ్మడే. ఈ అమ్మడు కూడా సీనియర్ హీరోల సరసన నటించేందుకు సిద్ధంగా ఉంది. నాగార్జున మినహా మిగతా సీనియర్ హీరోలతో ఆమె ఇంకా నటించలేదు.



## కాలం మారినా...

ఒకప్పుడు 60 ఏళ్లు పైబడిన హీరోలు 18 ఏళ్ల హీరోయిన్లతో నటించేవారు. ఎన్టీఆర్-శ్రీదేవి, ఏఎన్నార్-శ్రీదేవి కాంబినేషన్లు అలాంటివే. అయితే కాలం మారుతున్నకొద్దీ అలాంటి జోడిని జనం ఈసడించుకోవడం మొదలుపెట్టారు. దాంతో, దర్శక, నిర్మాతలు కూడా హీరోకి, హీరోయిన్‌కి మధ్య దశాబ్దాల గ్యాప్ అనే కాన్సెప్ట్‌కి దూరంగా జరిగారు. ఇప్పుడు రీలు అక్కడికే తిరిగింది.





కవిత

# రెక్కల్లేని రాత్రి

ఆశారాజు

మన గాద్గదిక సంభాషణ ఆగిపోయి
సగం రాత్రి గడిచిపోయింది
మాట అక్కడే మౌనమయింది
రాత్రి అలానే నిలిచిపోయింది
నిద్ర పోలేకపోయాను
కలలు ఒరుసుకొంటూ వెళ్లినా
గజ్జెల అడుగులు వినలేకపోయాను
చీకటి పొడుగ్గా
నెమలి తోకలా వుంది
ఎక్కడో ఒక పాట పక్కకు తిరిగి
వడి పడిన వేదనల సువాసనలా వీస్తోంది
నీవు వస్తానని,
చెప్పి వెళ్లకపోయినా
నేను ఎదురుచూస్తానని
నీతో అనకపోయినా
గేటు దగ్గర పూలతీగ
వేకువజాము దాకా,
దండలు కడుతూనే వుంది
ఈ గాయం ఎన్నడు మానుతుందో
ఆ పొద్దు ఎప్పుడు పొడుస్తుందో
చేతిలో దీపం పట్టుకొని
తూరుపు వైపు చూస్తున్నాను
తూరుపంటే మనిషి ముఖం
ఉదయమంటే జీవితం
నీ కళ్లలో, కనిపించని తడిలో
దేశం మీదున్న ప్రేమను చూడాలని వుంది
మన మాటలు
మధ్య రాత్రిలోనే ఆగిపోయాయి
కొమ్మ మీంచి ఆకు రాలిపడితే
తరంగాలు లేచిన కొలనులా
రాత్రికి ఇంత కూడా కునుకు రాలేదు



# WE ARE LOOKING

CURIE LEARNING

*learning with the leader ...*

## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**